


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 29 | ఆగస్టు | 2025 | పేజీలు : 19




# వినాయకా...

## ఈ సారి ఉత్సవాలకు పొలిటికల్ కలర్...!

రాజకీయ భవిష్యత్ కోసం విఘ్నేశ్వరుడికి విన్నపం

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన నవరాత్రులు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఆగస్టు 28, మేజర్ న్యూస్: ఉమ్మడి జిల్లాలో ఈ ఏడాది వినాయక ఉత్సవాలు శోభాయానంగా ప్రారంభమయ్యాయి. వినాయక మండపాలు సిద్ధం చేసుకొని బుధవారం గణనాధుడిని భక్తి శ్రద్దలతో ప్రతిష్టించి నవరాత్రోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. అయితే ఈసారి గణేష్ నవరాత్రులకు ఓ ప్రత్యేకత ఉంది. ఈ సారి ఉత్సవాలకు స్థానిక ఎన్నికల నేపథ్యంలో పొలిటికల్ టచ్ అయింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో నిలబడాలనే మిగతా 2లో..



# ఎమ్మెల్యే నాయిని అవగాహన లేని వ్యక్తి




బండి సంజయ్‌పై వ్యక్తిగత వ్యాఖ్యలు విడ్డూరం

వరంగల్‌కు ఇద్దరు మంత్రులు,పది మంది ఎమ్మెల్యేలు ఉన్నా దండగే

అధికారంలోకి వచ్చి 20 నెలలు కావస్తున్న అభివృద్ధి శూన్యం


కేంద్ర హృదయ్, అమృత్ పథకం కింద నిధులు మరిచారా?

బీసీల కోసం పోరాటం అంటూ కాంగ్రెస్ కొత్త మోసం

ముస్లింలు 10శాతం కలుపుకుని 42శాతం అంటూ కొత్తరాగం

బీజేపీ వరంగల్ అధ్యక్షుడు గంట రవికుమార్

2 లో



# నగరంపల్లి మొసర్ల కుంటకు గండి

నీట మునిగిన పంట పొలాలు

2 లో


# వరద కోతకు గురైన జాతీయ రహదారి బ్రిడ్జి

గుండ్ల వాగు,మొండియాలతోగు

తాత్కాలిక మరమ్మత్తు పనుల తోనే సరి..

ప్రమాదాలు జరుగుతున్న పట్టింపు లేదు.!

శాశ్వత బ్రిడ్జి నిర్మాణం ఎప్పుడో...?






# వినాయకా.....

## ఈ సారి ఉత్సవాలకు పొలిటికల్ కలర్...!

మొదటి పేజీ తరువాయి..

నేతలు, నాయకులు వినాయకుడి ఆశీస్సులతో తమ లక్ష్య సాధన వైపు అడుగులు వేయాలని కోరుకుంటున్నారు. విఘ్నాలు తొలిగి... రాజకీయ భవిష్యత్తు బాగుండాలని కోరుకుంటు తమ వంతుగా నాయకులు సహాయ సహకారాలు నిర్వహకులకు అందించారు. దీంతో ప్రస్తుతం ఈ సారి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వినాయక మండపాలు పెరిగినట్లు నిర్వహణ కమిటీ నేతలు పేర్కొంటున్నారు.

### పొలిటికల్ టచ్...

స్థానిక సంస్థల ఎన్నికల బరిలో నిలబడే ఆశావహులు వినాయక నవరాత్రుల్లో భాగస్వాము లైన్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతు న్నాయి. సర్వ విఘ్నాలను తొలగించే వినాయకుడి ఉత్సవాల్లో పాలు పంచుకోవడం ద్వారా వినాయకుని ఆశీస్సులు తమకు ఉం టాయని నేతల ఆలోచనగా ఉంది. ఇలా కొన్ని ప్రాంతాల్లో మండపాలు తమ అనుచరుల ద్వారా ఏర్పాటు చేయించగా మరి కొన్ని చోట్ల నిర్వహకులకు అండగా నిలిచారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. కమిటీలకు విగ్రహాలను ఇప్పించారు. మండపాలను ఏర్పాటు చేయించారు. ఉత్సవ నిర్వహకులకు తమ వంతు సహకా రం అందించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు రిజర్వేషన్ అనుకూలంగా వచ్చి తాము గెలవాలని విఘ్నేశ్వరుడిని వేడుకున్నారు. తమ రాజకీయ భవిష్యత్తుకు ఎలాంటి ఆటంకం ఎదురు కావద్దని తాపత్రయం నేతల్లో కనిపించింది.

### ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సందడి...

వినాయక నవరాత్రోత్సవాలలో భాగంగా తొమ్మది రోజుల పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సందడి నెలకొంది. బుధవారం వినాయక చవితి సందర్భంగా మండపాల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు ఆరంభించారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం పూజలు, అన్నదానాలతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. మండ పాల వద్ద రంగు రంగుల లైట్లు ఏర్పాటు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పోటీకి సిద్ధమవుతున్న నేతలు ఉత్సవాలలో భాగస్వాములు అవుతున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉత్సవ కమిటీలు వినాయక నవరాత్రులు అంగ రంగ వైభవంగా నిర్వహి స్తుండడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సందడి నెలకొంది.

# వరద కోతకు గురైన జాతీయ రహదారి బ్రిడ్జి



తాడ్వాయి ఆగస్టు 28మేజర్ న్యూస్ సూర్య : తాడ్వాయి ,పస్రా మధ్యలో ఉన్న జనగాలంచే బ్రిడ్జి,ముండ్యాల తోగు సమీపంలో ఉన్న కల్వర్టు కొన్ని సంవత్సరాల క్రితం ఏర్పాటు చేశారు.బ్రిడ్జిలు పూర్తిగా శిథిలావస్థలోకి చేరుకున్నాయి.గత సంవత్సరం ఆగస్టులో కురిసిన భారీ వర్షాలతో బ్రిడ్జి పూర్తిగా ధ్వంసం అయింది. అనంతరం తాత్కాలిక మరమ్మత్తులతో పనులు చేపట్టారు.మళ్లీ గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలతో బ్రిడ్జి పూర్తిగా వరద కోతకు గురై ప్రమాదకరంగా తయారయింది. వచ్చే ఏడాది జనవరి 28 నుంచి జరిగే మహా జాతరకు.తెలుగు రాష్ట్రాల నుంచే కాక ఇతర రాష్ట్రాల నుంచి కూడా బస్సులలో వివిధ వాహనాలలో భక్తులు మేడారం జాతరకు తరలివస్తుంటారు.ప్రమాదాలు ఎక్కువ జరిగే అవకాశం ఉంది.ఈ బ్రిడ్జి పై నిత్యం వందలాది ఇసుక లారీలు,ఇతర వాహనాలు భద్రాచలం,భూపాల్ పట్నం,చత్తీస్గఢ్ ,బయ్యారం ,మణుగూరు నిత్యం వాహనాలు వెళుతూ ఉంటాయి.సంబంధిత శాఖ అధికారులు బ్రిడ్జి శాశ్వత నిర్మాణం పై పనులు చేపట్టి జాతర నాటికి వినియోగంలోకి తీసుకురావాలని వాహనదారులు కోరుతున్నారు.గత సంవత్సరం అనేక ప్రమాదాలు జరిగినయని ఇప్పటికైనా తాత్కాలిక మరమ్మత్తు పనుల తొడని సరి చేయకుండా బ్రిడ్జి కి శాశ్వత నిర్మాణాలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.



# పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, ఆగస్టు 28, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ పాఠశాల ల్లో నాణ్యమైన విద్య అందించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ చాంబర్లో గురువారం విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలని సంబంధిత ఎంఈఓ లను ఆదేశించారు. స్కూల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఆదేశాల మేరకు జిల్లాలో పాఠశాల విద్య అభివృద్ధికి ఎఫ్ ఎల్ ఎన్, ఎల్ ఐ పి లో భాగంగా బేస్ లైన్ రిజల్ట్స్ ని తెలంగాణ స్కూల్ ఎడ్యు కేషన్ యాప్ లో ఆన్లైన్ చేయాలని ఎఫ్ ఎ-1 మార్క్స్ ని కూడా సి సి ఇ వెబ్ పోర్టల్ లో వెంటనే అప్లోడ్ చేయాలని సూచించారు. విద్యార్థులందరికి వారి వారి తరగతి కి సంబందించిన అన్ని సబ్జెక్ట్ ల సామార్థ్యములు సాధించేలా విద్యా బోధన అందించాల ని, పిల్లల విద్యా ప్రమాణాలు పెంచే విధంగా ఉపాధ్యాయులు చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ సూచించారు.హరితహారం లో భాగంగా విద్యాశాఖ టార్గెట్లు 100 శాతం పూర్తి చేసి విద్యార్థులచే మొక్కలు నాటించి వాటిని సంరక్షించే బాధ్యతలు తీసుకోవా ల్సిందిగా జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రతి స్కూళ్లలో కిచెన్ గార్డెన్ ఏర్పాటుకు మునగా,నిమ్మ, దానిమ్మ, ఉసిరి,గోరింటాకు, కరివేపాకు తదితర మొక్కలను నాటాలని ,నాటిన ప్రతి మొక్కని ఎకో క్లబ్ మిషన్ లైఫ్ వెబ్ పోర్టల్ లో ఆన్లైన్ చేయాలని ఆదేశించారు.కంప్యూటర్స్ ఉపయోగించి ఆర్టిఫిషియల్ ఇంటెలి జెన్స్ ద్వారా విద్యా బోధన అందించుటకు తెలుగు,ఇంగ్లీష్, మాథ్స్ నైపుణ్యాలను సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల అటెండెన్స్ , ఉపాధ్యాయులు అటెండెన్స్ ఎఫ్ ఆర్ ఎస్ ద్వారా 100 శాతం వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్డీఓ విజయలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు, సృజన్ తేజ, ఏ ఎం ఓ, ఎంఈఓ లు, సెక్టోరియల్ ఆఫీసర్స్ పాల్గొన్నారు

# నగరంపల్లి మొసర్ల కుంటకు గండి

### నీట మునిగిన పంట పొలాలు



గణపురం రూరల్ ఆగస్టు 28 మేజర్ న్యూస్ సూర్య: గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని నగరంపల్లి శివారు మొసర్ల కుంటకు గండి పడింది. దీంతో కుంట ఆయకట్టు పంట పొలాలు పూర్తిగా నీట మునిగి ఇసుక మేటలు వేశాయి. ఓసి 3 నుండి వచ్చే వరద నీరును కుంట వైపు మరలించడంతో ఒకసారిగా భారీగా వరద కుంటలోకి చేరడంతో గండి పడిందని ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు నీట మునిగిన పంట పొలాలను పరిశీలించి రైతులకు న్యాయం చేయాలని బాధిత రైతులు విజ్ఞప్తి చేశారు.





# ఎమ్మెల్యే నాయిని అవగాహన లేని వ్యక్తి

### మైనారిటీ ఓట్లు పడవనే అయోధ్య రామాలయం,కుంభమేళాకు వెళ్లని రాహుల్

వరంగల్ ఆగస్ట్ 28 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్రెడ్డి అవగాహన లేని వ్యక్తి అని,అభివృద్ధి చేయడం చేతకాక కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్పై వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం ఆయన అవివేకానికి నిదర్శనమని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ విమర్శించారు.గురువారం వరంగల్ చౌరస్తా బీజేపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో 10మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు,ఇద్దరు మంత్రులు ఉండీ ఏం లాభమని ప్రశ్నించారు. ఉమ్మడి వరంగల్లో ఒక్క అభివృద్ధి పని కూడా చేపట్టలేదని విమర్శించారు.ఓ వైపు వరంగల్ అభివృద్ధికి కేంద్రం స్మార్ట్ సిటీ కింద నిధులు మంజూరు చేస్తుంటే,రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా ఒక్కపైసా తేలేని స్థితిలో ఇక్కడి నాయకులు ఉన్నారంటూ మండిపడ్డారు.బీసీ రిజర్వేషు నాయిని రాజేందర్రెడ్డికి ఏమైనా అవగాహన ఉందా అని ప్రశ్నించారు.బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తే స్వాగతిస్తామని, కాంగ్రెస్ కుట్ర పూరితంగా 10శాతం ముస్లింలను కలుపుకుని అంతా బీసీ రిజర్వేషనే అంటూ నాయిని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు.సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నాయిని బండి సంజయ్పు వ్యక్తిగత విమర్శలు మానుకోవాలని గంట రవికుమార్ సూచించారు.ఉమ్మడి వరంగల్ జిల్లాకు ప్రధాన కేంద్రంగా ఉన్న పశ్చిమ నియోజకర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న నాయిని రాజేందర్రెడ్డి ఇక్కడ జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు.కాజీపేట దర్గా, హనుమకొండ జైన్మందిర్ గుట్టకు స్మార్ట్ సిటీ కింద నిధులు కేంద్ర ఇచ్చిన విషయం మరిచారా అంటూ ప్రశ్నించారు.ఎంజీఎం ఆస్పత్రి దయనీయంగా మారినా నాయినికి కనిపించడం లేదా అని గంట నిలదీశారు.భవనం పెచ్చులూడు తున్నాయని,కనీసం ఫ్యాన్లు కూడా లేకపోవడంతో పేద రోగుల ఇంటి నుంచి ఫ్యాన్లు తెచ్చుకుంటున్న విషయం కనిపించడం లేదన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా వరంగల్ బస్టాండ్ నిర్మాణం కోసం ఎందుకు కృషి చేయడం లేదని సూటిగా ప్రశ్నించారు.ఎంజీఎం,వరంగల్ బస్టాండ్ నిర్మాణంపై బీజేపీ ఆధ్వర్యంలో ధర్నాలు, నిరసనలు చేసినా పట్టించుకోవడం లేదని అన్నారు.బీహార్లో ఓట్ల గల్లంతుపై ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ.. గల్లంతైన వారి వివరాలు ఇవ్వాలని ఎలక్షన్ కమిషన్ కోరినా తోక ముడిచి.. ఓట్ చోర్ అంటూ బీజేపీపై వ్యాఖ్యలు చేయడం విడ్డూరంగా ఉందని గంట రవికుమార్ అన్నారు. నిజానికి కాంగ్రెస్సే మతతత్వ పార్టీ అని విమర్శించారు.

అయోధ్య రామాలయం, మహాకుంభ మేళ జరిగితే అక్కడికి వెళ్లే ఎక్కడ మైనారిటీ ఓట్లు పడవనే భయంతో వెళ్లలేదని ఆరోపించారు.ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్,రత్నం సతీష్ షా,వన్నాల వెంకటరమణ,జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్, మల్లాడి తిరుపతిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ కుమార్, ఎరుకల రఘునారెడ్డి, జిల్లా కార్యదర్శి గోకే వెంకటేష్, కోశాధికారి కూచన క్రాంతి కుమార్, అధికార ప్రతినిధి ఆడెపు వెంకటేష్, ప్రచార కార్యదర్శి బైరి శ్యాంసుదర్, కార్యాలయ కార్యదర్శి పెద్ది నవీన్ గార్లు పాల్గొన్నారు.

# జిల్లాకు 500 మెట్రిక్ టన్నుల యూరియా రాక

**రైతులకు సమృద్ధిగా అందనున్న యూరియా**

**రైతులకు యూరియా కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి**

**ముందస్తు ప్రణాళికతో జిల్లాలోని రిజర్వాయర్ లకు జలకళ**

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, ఆగస్టు 28 మేజర్ న్యూస్: రైతులకు యూరియా పంపిణిలో ఎలాంటి ఇబ్బదులు తలేత్తకుండా అధికారులు



ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. గురువారం జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి రైతులకు యూరియా సరఫరా, సాగు నీటిపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ జిల్లాలో యూరియా కొరత లేకుండా రైతులకు సకాలంలో యూరియా అందించడంలో అధికారులు ప్రణాళిక బద్ధంగా తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమని అన్నారు. సాగునీరు ను రైతులకు అందించడంలో ముందస్తు ప్రణాళిక చేపట్టడంతో చుక్క నీరు కూడా వృధా కాలేదని ఇకపై కూడా రిజర్వాయర్ల నీటి మట్టాన్ని, భద్రతను పర్యవేక్షిస్తూ చివరి ఆయకట్టుకు నీరు అందించేందుకు అధికారులు కృషి చేయాలని అన్నారు. రైతులకు సరఫరా చేస్తున్న యూరియాను పకడ్బందీగా పంపిణీ చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని,ఆన్లైన్ విధానం ద్వారా భూముల వివరాలు తోపాటు రైతులకు అందజేస్తున్న యూరియాను తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో యూరియా స్టాక్ పాయింట్ కొరకు అవకాశాలు ఉన్నందున ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు తయారు చేసి పంపించాలని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని బాలుర సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని అధికారులు సందర్శించి త్రాగునీరు సరఫరా, మరుగుదొడ్ల నిర్మాణం, భవన మరమ్మతులకు చర్యలు



తీసుకోవాలని కలెక్టర్ కు సూచించారు .సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షా లోమ్, ఆర్డిఓ వెంకన్న, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి అంబికా సోనీ, నీటిపారుదల శాఖ ఎస్ ఈ సుధీర్, నవాబ్ పేట, అశ్వరావు పల్లి, స్టేషన్ ఘనపూర్ డి.ఈ లు సునీల్ కుమార్, రవికుమార్, సంపత్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా మార్ట్ ఏర్పాటుకు చర్యలు చేపట్టండి

**నగర మేయర్ గుండు సుధారాణి**

**కమిషనర్ తో కలిసి కాశీబుగ్గ సర్కిల్ ఆఫీస్ వద్ద పరిశీలన**

**మహిళా సంఘాల ఉత్పత్తుల విక్రయానికి మార్ట్**

వరంగల్ టౌన్, ఆగస్టు 28, మేజర్ న్యూస్ సూర్య: మహిళా మార్ట్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. గురువారం కాశీబుగ్గ సర్కిల్ ఆఫీస్ వద్ద కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి మహిళా సంఘాల ఉత్పత్తుల విక్రయానికి మార్ట్ ఏర్పాటు కోసం క్షేత్ర స్థాయి లో పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర





ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటి మంది మహిళలకు కోటీశ్వరులు చేయాలనే దృఢ సంకల్పంతో మహిళలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, అందులో భాగంగా స్వయం సహాయక మహిళ సంఘాల వారి వివిధ రకాల ఉత్పత్తులను ప్రోత్సహించుటకు గాను మహిళ మార్ట్ ను ఏర్పాటు చేస్తున్నట్లు మేయర్ తెలిపారు. వరంగల్ పరిధి కి సంబంధించి కాశీబుగ్గ సర్కిల్ కార్యాలయం లో గ్రౌండ్ ఫ్లోర్ లో గల 5 గదులను పునరుద్ధరించి, నవికరించి మహిళ మార్ట్ త్వరితగతిన ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమం లో ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఏ సి పి లు ఖలీల్ ప్రశాంత్ ఇంచార్జి ఈ ఈ సంతోష్ బాబు, సూపరిండెంట్ హబీబ్, ఆర్ ఓ షెహజాది బేగం,టి పి ఎస్ లు అనిల్ , శ్రీకాంత్ ,ఏ ఈ హబీబ్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో యూరియా కొరత లేదు

**ములుగు పీఏసీఎస్ ను సందర్శించిన కలెక్టర్ దివాకర**

ములుగు సూర్యప్రతినిధి, ఆగస్టు 28 (మేజర్ న్యూస్ సూర్య) : రైతులు ఎవరూ ఆందోళన చెందొద్దని, ప్రతీ రైతు సరిపోయేంత యూరియా ఉందని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. గురువారం ములుగులోని పీఏసీఎస్ కార్యాలయాన్ని డీఏవో సురేష్ కుమార్ తో కలిసి సందర్శించిన కలెక్టర్ రైతులతో మాట్లాడారు. యూరియా టికెట్లు పంపిణీ చేస్తున్న కార్యాలయాన్ని సందర్శించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. 200లమంది పేర్లను నమోదు చేసుకున్నారని, టోకెన్లు తీసుకున్న వారికి యూరియా పంపిణీ సజావుగా జరుగుతోం దన్నారు. జిల్లాలోని రైతులందరికీ పూర్తిస్థాయిలో యూరియా బస్తాలను పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అపోహలను నమ్మి రైతులు ఆందోళన చెందొద్దన్నారు. వర్షం తగ్గుముఖం పట్టడంతో ఒకేసారి రైతులందరూ కార్యాలయానికి చేరుకోవడంవతో సమస్య తలెత్తిందన్నా రు. యూరియా బస్తాలు దొరికే పరిస్థితి లేదంటూ కొందరు చేసే తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని సూచించారు. ఈ సందర్భంగా ఓ వ్యక్తి మీడియాలో హైలెట్ కావడానికి కలెక్టర్ కాళ్లపై పడేందుకు యత్నిస్తూ చేసిన ఓవరాక్షన్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# మందకృష్ణ మాదిగను కలిసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు జ్యోత్స్న

స్టేషన్ ఘనపూర్, ఆగస్టు 28,మేజర్ న్యూస్ (సూర్య): ఎమ్మార్పీఎస్ వ్యవ స్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగను స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు చింత జ్యోత్స్న గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులపై ఆయనకు వివరించారు.దళితులకు, వెనుకబడిన వర్గాల ప్రజలకు అండదండగా ఉంటూ వారికి ఎన్నో సేవలు చేస్తున్న ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చాడ ఏలీయా,దళిత నాయకులు పాల్గొన్నారు.



# వర్షాలు, వరదలు తగ్గేవరకు

# అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

**లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే అన్ని ఏర్పాట్లు చేయాలి**

**నీటి ప్రవాహానికి కొట్టుక పోయిన బ్రిడ్జిల వద్ద రవాణా కోసం తాత్కాలిక మరమత్తులు చేయాలి**

**గోదావరి పరివాహకప్రాంతాల ప్రజలను నిత్యం అప్రమత్తం చేయాలి**

**ప్రజలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రక్షణ చర్యలు చేపడుతున్నాం**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**





ములుగు, సూర్య ప్రతినిధి ఆగస్టు 28 (మేజర్ న్యూస్): జిల్లాలో భారీ వర్షాలు, వరదల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా వర్షాలు, వరదలు తగ్గేవరకు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, లోతట్టు గ్రామప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గురువారం గోవిందరావు పేట మండలం ప్రాజెక్టు నగర్ గ్రామంను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సందర్శించారు. అనంతరం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం జాతీయ రహదారి 163 జలగలంచ వద్ద వరద ప్రవాహాన్ని, మొండియాల తోగు వద్ద రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు ఎగువ నుంచి వస్తున్న వరద ప్రవాహానికి దెబ్బతిన్న జాతీయ రహదారి 163ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లాలో గోదావరినది వరదతో అదేవిధంగా జంపన్నవాగు వరదప్రవాహంతో పరిసర ప్రాంతాలకు సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని, వాగులు, చెరువులు, కుంటల వద్దకు ప్రజలు వెళ్లకుండా ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలని, గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని, రెవెన్యూ, పోలీస్, నీటి పారుదలశాఖ, మున్సిపల్ శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రధాన జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు, గ్రామీణ రహదారులన్నీ క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలని రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. వాహన రాకపోకలకు ఆటంకం కలుగకుండా, రహదారుల భద్రత, మరమ్మత్తుల తక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. రోడ్లలో గుంతలు ఉన్న చోట తాత్కాలిక మరమ్మత్తులు 48 గంటల్లోపు పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. చెరువు కట్టలు తెగిపోకుండా చర్యలు తీసుకోవాలని, నీరు సవ్యంగా కిందికి పారేలా మార్గాలు కల్పించాలని సూచించారు. జిల్లాలోని చెరువులు, వాగులు భారీ వర్షాల కారణంగా పొంగిపొర్లే పరిస్థితి నెలకొంది, ప్రతి చెరువు కట్టవద్ద ఇంజనీర్లు, క్షేత్ర అధికారులు తనిఖీ చేయాలి. చెరువుల సమీప గ్రామాలకు ముందస్తు హెచ్చరికలు ఇవ్వాలి. చెరువుల కట్టలు, వాగులవద్ద ఇంజనీర్లు తనిఖీలు నిర్వహించి భద్రత చర్యలు చేపట్టాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఇంటింటికీ తిరిగి ఇంటెన్సివ్ జ్వర సర్వేలు నిర్వహించి, సత్వర చికిత్సఅందించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సామాజిక ఆరోగ్య కేంద్రాలలో అన్ని ముఖ్యమైన మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. గర్భిణీ స్త్రీలకు నిశితంగా పర్యవేక్షణలో ఉండాలని వైద్యాధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఏఎన్ఎం, ఆశా వర్కర్లు రోజువారీగా తండాలను సందర్శించి, గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిస్థితుల నివేదికలను సమర్పించాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలు ఎటువంటి ప్రమాద పరిస్థితిని ఎదుర్కోకుండా ముందస్తు వైద్య చర్యలు చేపట్టాలని ప్రతి కేసును నిశితంగా పర్యవేక్షించి, తల్లీబిడ్డల రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని వైద్యాధికారులను ఆదేశించారు. మునిసిపాలిటీ, గ్రామ పంచాయతీ ప్రాంతాలలో వర్షపు నీటి నిల్వాలు లేకుండా ఎప్పటికప్పుడు తొలగించే చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. దోమల పెరుగుదలను అరికట్టేందుకు ఆయిల్ బాల్స్ వదలడం, దోమల మందు పిచికారి నిర్వహించడం తప్పనిసరి అని ఆదేశించారు. అన్ని లోతట్టు ప్రాంతాలు, మురుగు కాలువలను వెంటనే శుభ్రం చేయాలని తెలిపారు. వాహకాల ద్వారా సంక్రమించే వ్యాధులను నివారించడానికి పారిశుద్ధ్య చర్యలను బలోపేతం చేయాలన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యమైన రహదారులు, జంక్షన్లలో గుంతలను వెంటనే పూడ్చే చర్యలు చేపట్టాలి. త్రాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారుల ఇంజనీరింగ్ విభాగం డిఈ కుమార స్వామి, తహసిల్దార్ సృజన కుమార్, సురేష్ బాబు, ఎంపిడిఓ మమత, సుమనవాణి, ఎంపిఓ శ్రీధర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో జనగామ కి రెండవ స్థానం

**ప్రభుత్వం నుండి ప్రశంసా పత్రం**

**నిజమవుతున్న పేదల కల**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, ఆగస్టు 28 మేజర్ న్యూస్: నిరుపేదలకు సొంత ఇళ్లను అందించే లక్ష్యంతో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జిల్లా లో వేగవంతం గా జరిగేలా ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేస్తున్నారని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు . మొదటి విడత లో 71 శాతం, రెండవ విడత లో 86 శాతం గ్రౌండింగ్ పూర్తి అయినందున ఈ నెల లో రాష్ట్ర స్థాయి లో జనగామ జిల్లా రెండవ స్థానం దక్కిన నేపథ్యంలో ప్రభుత్వం నుండి వచ్చిన ప్రశాంస పత్రం, ల్యాప్ టాప్ ని గురువారం కలెక్టర్ తన ఛాంబర్ లో పీడీ హౌసింగ్ మాత్రు నాయక్ కి అందచేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసి మన జిల్లా ను రాష్ట్ర స్థాయిలో మంచి స్థానం లో నిలబెట్టేందుకు ప్రజాప్రతినిధులు, మండల స్పెషల్ అధికారులు, హౌసింగ్ శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు,ఎంపీడీఓ లు, ఇంజనీరింగ్, ఎంపీవో, పంచాయతీ అధికారులు కృషి చేసారన్నారు . క్షేత్ర స్థాయి లో అధికారులు నిర్మాణాల్లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల ను ఎప్పటికప్పుడు సందర్శించి లబ్ధిదారులతో నిరంతరం మాట్లాడుతూ ఇసుక, మొరం తదితర సామాగ్రి నిర్ణిత ధరలకు అందేలా పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. జిల్లా లో మొత్తం





మొదటి విడత లో 716ఇల్లు మంజూరు కాగా 479 గ్రౌండింగ్ అయ్యాయాని, రెండవ విడత లో 5282 ఇల్లు మంజూరు అవ్వగా.. 4341 గ్రౌండింగ్ దశ లో ఉన్నాయన్నారు .ఇందులో 2693 బెస్మెంట్ లెవల్ లో, గోడల దశలో 432, స్లాబ్ స్థాయి కి 187 దశ కి చేరుకున్నాయన్నారు. ఇందుకు గాను 34.98 కోట్ల రూపాయలు లబ్ధిదారుల ఖాతా లోకి ప్రభుత్వం జమ చేసిందని తెలిపారు. మిగతా ఇళ్ళు కూడా త్వరగా పూర్తి అయ్యేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని, ఇందుకు లబ్ధిదారులు కూడా సహకరించి జిల్లా కి మంచి పేరు రావడానికి కృషి చేయాలన్నారు.

# జాతీయ పర్యావరణ పోటీల్లో దేశంలోనే జనగామ ముందంజ

**నేషనల్ స్టూడెంట్స్ పర్యావరణ కాంపిటీషన్స్ 2025 లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు, ఉద్యోగులు, స్వయం సహాయక సభ్యులు**

**75156 రిజిస్ట్రేషన్స్ తో దేశంలోనే మొదటి స్థానం**

**జిల్లా తో పాటు రాష్ట్రాన్నికి కూడా జాతీయ స్థాయిలో మొదటి స్థానం**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, ఆగస్టు 28, మేజర్ న్యూస్: జాతీయ పర్యావరణ పోటీల్లో దేశంలోనే జనగామ జిల్లా విద్యార్థులను అత్యధిక భాగస్వామ్యాన్ని నమోదు చేసి జిల్లా ను జాతీయస్థాయిలో 75156 రిజిస్ట్రేషన్స్ తో మొదటి స్థానంలో నిలబెట్టారని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. తక్కువ అటవీ ప్రాంతం కలిగిన జిల్లాల్లో ఒకటైన జనగామ జిల్లా లో భౌగోళిక పరిమితులు, వనరుల కొరత ఉన్నా, జిల్లా అభివృద్ధికి దారితీసే పర్యావరణ, నీటి సంరక్షణ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు.మన జిల్లా – మన నీరు కార్యక్రమం లో భాగంగా భూగర్భ జలాల మట్టాన్ని పెంపొందించేందుకు జిల్లావ్యాప్తంగా ఇంకుడుగుంతలు నిర్మిస్తు , అదే సమయంలో, వనమహోత్సవం కార్యక్రమం కింద వేలాది మొక్కలు నాటుతూ, విద్యార్థులు, సిబ్బంది, ప్రజలను పర్యావరణ పరిరక్షణ లో భాగస్వామ్యం చేసినట్లు తెలిపారు.ఈ సుస్థిరమైన చర్యల ఫలితంగాజనగామ జిల్లాకు ఎన్ఎస్పిసి 2025 లో మరింత ఉత్సాహంగా పాల్గొనడానికి అరుదైన అవకాశం లభించిందని తెలిపారు. పర్యావరణం పట్ల బాధ్యత గల యువ మేధావులను తయారు చేయడంలో జిల్లా పాత్ర విశేషంగా పెరగాలి అనే ఉద్దేశ్యంతో అత్యధిక సంఖ్యలో రిజిస్ట్రేషన్స్ చేసుకోవాలి అని మొదటగా ప్రభుత్వ పాఠశాల లు, రెసిడెన్షియల్, పాఠశాలలు ,జులై నెలలోనే తమ రిజిస్ట్రేషన్స్ పూర్తి చేశాయని , ఆ తరువాతి క్రమంలో ప్రైవేట్ పాఠశాలలతో జూమ్ వేదికగా అవగాహన కల్పించగా వారంతా రిజిస్ట్రేషన్ ప్రక్రియ



ప్రారంభించారన్నారు. జులై ఫస్ట్ న పోటీలు ప్రారంభం కాగా అప్పటి నుండే రాష్ట్ర స్థాయిలో జిల్లా రెండవ స్థానంలో కొనసాగిందని ఆగస్ట్ లో అనూహ్యంగా మొదటి స్థానానికి చేరుకుందన్నారు . ఇందుకు గాను అన్ని యాజమాన్యాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులను, ఉన్నత విద్యా సంస్థల ప్రిన్సిపాల్స్ ను, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్ కి రిజిస్ట్రేషన్ పూర్తి చేయించి, అవగాహన కల్పించి 100 శాతం స్టూడెంట్ రిజిస్ట్రేషన్స్ పూర్తి చేయించమన్నారు.అలాగే అన్ని విభాగాల జిల్లా అధికారులను సమావేశపరచి, ఈ పోటీలు కేవలం పిల్లల కోసం కాదు, విద్యార్థులు కాని వాళ్ళు కూడా పాల్గొన వచ్చని , దీనిలోని క్విజ్ లో పాల్గొనడం ద్వారా పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన పెరుగుతుందని, అలాగే సర్టిఫికేట్ ను పొంద వచ్చునని అందరిని ఆకట్టుకునేల అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఆగస్ట్ రెండవ వారం నుండి దేశంలో రెండవ స్థానంలో, రాష్ట్రంలో మొదటి స్థానం లో కొనసాగిన జనగామ జిల్లా ఆగస్ట్ 18 నుండి దేశంలోనే మొదటి స్థానానికి చేరుకుందన్నారు. అక్కడి నుండి రెండవ స్థానంలో ఉన్న మీరట్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం తో హోరాహోరీగా పోటీలో పాల్గొంటూ 10 వేల స్కోర్ తేడాతో జిల్లా మొదటి స్థానం లో నిలిచినట్లు తెలిపారు.








## జిల్లా కి రెస్క్యూ బోట్ కేటాయింపు

**అగ్ని మాపక శాఖ కేంద్రానికి అప్పగించిన**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్,**

**స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి**




జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, ఆగస్టు 28 మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కి కేటాయించిన ఎస్ డి ఆర్ ఎఫ్ రెస్క్యూ బోట్ ను, ఇసుజు వాహనాన్ని కలెక్టర్ కార్యాలయం ఆవరణలో అగ్నిమాపక శాఖ కి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, శాసనసభ్యులు కడియం శ్రీహరి లు అందించారు. ఈ సందర్భంగా ఫైర్ అధికారులు బోటు వినియోగాన్ని ప్రత్యక్షంగా ప్రదర్శింప చేశారు. భారీ వర్షాలకు వరద నీటిలో చిక్కుకున్న ప్రజలను, ప్రమాదవశాత్తు చెరువు ల్లో జరిగే ప్రమాదాల లో ప్రజలను కాపాడేందుకు ఈ బోటు లను వినియోగించు నున్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షా లోమ్, జిల్లా ఫైర్ ఆఫీసర్ బి. రేమండ్ బాబు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ బి సాయికుమార్, లీడింగ్ ఫైర్ మాన్ ఈ. ప్రభాకర్, డ్రైవర్స్ ఎస్ కే. రఫీ, జె. కోటేశ్వర బాబు, ఫైర్ మెన్స్ బి. కరుణాకర్, ఎం. కనకమల్లేశం ,ఎల్. ఐలయ్య, బి. బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల లెర్నింగ్ అభ్యసన సామర్థ్యాల పై ఫోకస్ చేయాలి

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**జిల్లా వ్యాప్తంగా విద్యా శాఖ పనితీరుపై సమీక్ష సమావేశం**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 28,మేజర్ న్యూస్ (సూర్య): పిల్లల లెర్నింగ్ అభ్యసన సామర్థ్యాల పై ఫోకస్ చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రవీందర్ రెడ్డి, స్పెషల్ అధికారులు కెజివీబీ, ప్రోగ్రాం అధికారులు, మండల విద్యా శాఖ అధికారులు, ప్రధాన ఉపాధ్యాలు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు,







తదితర సంబంధిత అధికారులతో విద్యా శాఖ పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జిల్లా విద్యాశాఖ పరిధిలోనీ జడ్పీహెచ్ఎస్, యూపీహెచ్ఎస్, కేజీవీబీలు, (898) పాఠశాలలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని, విద్యార్థులు యొక్క అభ్యసన సామర్థ్యాలను పెంచేందుకు విద్యా శాఖ తీసుకుంటున్న చర్యలు, కార్యక్రమాల వివరాలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్, కాంప్లెక్స్ హెచ్ఎంలు, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయుల ద్వారా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఎఫ్ఎల్ఎన్, ఎల్ఐపి, ఎఫ్ఆర్ఎస్, హాజరు శాతం విద్యార్థులతో పాటు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల పెంచాలని, మధ్యాహ్న భోజనం ప్రభుత్వం సూచించిన ప్రకారం నాణ్యతగా అందించాలని, జిల్లాలో ని పాఠశాలలో క్రీడా స్థలాలు ఉన్న చోట విద్యార్థులను క్రీడా లలో ప్రోత్సహిం చాలని సూచించారు.అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ పీఎం శ్రీ పాఠశాలలో ప్రభుత్వం కల్పించిన నూతల డిజిటల్ తరగతుల కార్యక్రమాలను, షెడ్యూల్ ప్రకారం నిర్వహించాల న్నారు,విద్యార్థుల తల్లిదండ్రులను కూడా ప్రోత్సహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు, అప్పారావు, చంద్రశేఖర్ ఆజాద్, సంతోష్, విజయ కుమారి, శ్రీరాములు, సతీష్, లచ్చిరాం, బాలాజీ, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన కలెక్టర్**

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 28, మేజర్ న్యూస్: పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం, పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచడం, తదితర అంశాలపై విద్యాశాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల రోజువారి ముఖ గుర్తింపు హాజరు నమోదు, పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల నమోదైన విద్యార్థుల సంఖ్య వివరాలను డీఈవో వాసంతి, వివిధ మండలాల ఎంఈఓ లు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ విద్యార్థుల రోజువారి ముఖ గుర్తింపు హాజరు శాతాన్ని పెంచాలన్నారు. పాఠశాలకు రాని విద్యార్థుల గైర్హాజరుకు గల కారణాలను తెలియజేయాలన్నారు. పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఎంఈఓ లు, ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక దృష్టితో కృషి చేయాలని తెలిపారు. అదేవిధంగా ఉపాధ్యాయుల ఎఫ్ఆర్ఎస్ సరైన రీతిలో నమోదు చేయాలని పేర్కొన్నారు. తరగతి గదిలో ప్రతి విద్యార్థి ని పరిశీలించి అభ్యసన సామర్థ్యాలను గురించి ఉపాధ్యాయులు అడిగి తెలుసు కోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యకు సంబంధించిన పలు అంశాలపై పలు సూచనలు చేశారు. సమావేశంలో వివిధ మండలాల ఎంఈవోలు, సమగ్ర శిక్షణ కోఆర్డినేటర్లు, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాన్ సూన్ బృందాలు అప్రమత్తంగా ఉండాలి

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**జవహర్ నగర్ గోపాల్ పూర్ ప్రాంతాలలో క్షేత్రస్థాయి సందర్శన**



హనుమకొండ, ఆగస్టు 28, మేజర్ న్యూస్ సూర్య: మాన్ సూన్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. గురువారం హనుమకొండ పరిధిలోని జవహర్ నగర్ గోపాల్ పూర్ ప్రాంతాలలో గల లోతట్టు ప్రాంతాల్లో క్షేత్రస్థాయి లో పర్యటించి వర్షాలు కురుస్తున్న క్రమం లో చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అప్రమత్తత ప్రకటించిన నేపథ్యం లో మాన్ సూన్ బృందాలు ఏలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనడానికి సంసిద్ధంగా ఉండాలని తెలిపారు. వార్డుల వారిగా నియమించిన సానిటేషన్ సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందు లు తలెత్త కుండా చూడాలన్నారు. కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఈ ఈ రవికుమార్, డి ఈ సారంగం,సానిటరీ ఇన్స్పెక్టర్ లు ప్రకాశ్, ఇస్రం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగి జీవితంలో పదవి విరమణ తప్పనిసరి



**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 28,మేజర్ న్యూస్ (సూర్య): ప్రతి ఉద్యోగి జీవితంలో పదవి విరమణ తప్పనిసరి అనిజిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.గురువారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ. రవీందర్ రెడ్డి, పదవి విరమణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ సుదీర్ఘకాలం రవీందర్ రెడ్డి విద్యాశాఖలో సేవలందించి రాష్ట్రస్థాయిలో మహబూబాబాద్ జిల్లాను పదవ తరగతి పరీక్షలలో మొదటి స్థానంలో నిలబెట్టినందుకు ఆయన చేసిన కృషి అమోఘమైందన్నారు.పట్టుదల, క్రమశిక్షణ కు మారుపేరుగా ఆయన పని చేశారని గుర్తుకు చేశారు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, మాట్లాడుతూ విద్యాశాఖ బలోపేతానికి రవీందర్ రెడ్డి ప్రణాళికా ప్రకారం పని చేశారని క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరూ అదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమానికి హాజరైన తదితరులు రవీందర్ రెడ్డి చేసిన కృషి సేవలపై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు జెడ్పి సీఈవో పురుషోత్తం, బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, ఏ డిఎస్ఎల్ఆర్ నరసింహమూర్తి, వేముల సురేష్ గ్రౌండ్ వాటర్, డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, మెప్మా పీడీ విజయ, విద్యాశాఖ సిబ్బంది అప్పారావు, చంద్రశేఖర్ ఆజాద్, శ్రీరాములు, విజయ కుమారి, సతీష్, లచ్చి రాము, బాలాజీ, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# గుంత ప్రాణానికి ప్రమాదం

**దంతాలపల్లి టు సూర్యాపేట వెళ్లే మెయిన్ రహదారి**

**అధికారుల నిర్లక్ష్యంతో అడుగడుగున గుంతలే**

**ప్రాణాలు అరి చేతిలో పెట్టుకొని ప్రయాణిస్తున్న వాహనదారులు**

తొర్రూరు ఆగస్టు 28 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూరు డివిజన్ దంతాలపల్లి మండల చౌరస్తా అంబేద్కర్ విగ్రహం నుండి సూర్యాపేట క్రాస్ పెద్దముప్పారం రోడ్డు వరకు మెయిన్ రహదారిపై నిత్యం రద్దీగా ఉండే ఈరోడ్డు మొత్తం గుంతలు పడి రోడ్డు మొత్తం కొట్టుకుపోయింది. దీని మూలంగా గుంత ప్రాణానికి ప్రమాదం ఎంత అని స్థానికులు నివ్వరపోతున్నారు. నిరంతరం దీనిపై ప్రయాణిస్తున్న ప్రయాణికులు ఇంటికి చేరుతామో లేదు అని భయాందోళన చెందుతున్నారు. కానీ ఆర్ అండ్ బి అధికారులు మాత్రం మొద్దు నిద్ర వీడటం లేదు. ఏదైనా ప్రమాదం జరిగితే తప్ప ఈ రోడ్డుకు పరిష్కారం లేదా అని స్థానిక ప్రయాణికులు జిల్లా ఉన్నత అధికారులను ప్రశ్నిస్తున్నారు. మండల హెడ్ క్వార్టర్ అయిన దంతాలపల్లికి వివిధ గ్రామాల నుండి తమ సౌకర్యాలకోసం వేలాది మంది ప్రజలు రోడ్డు మీద ప్రయాణం చేస్తుంటారు. ఈ గుంతలు పడిన రోడ్డు వల్ల నిత్యం ప్రమాదాలు పొంచి ఉండడం విశేషం. ఈ గుంతలకు కారణం అధికారుల అలసత్వమా, ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యమా తెలియదు కానీ రోడ్డు మాత్రం





అడుగడుగునా గుంతలతో కనిపించడం చర్చనీయాంశంగా మారింది. రాత్రి వేళలో ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే, ఏ క్షణంలో ప్రమాదం దాపురిస్తుందో అని వివిధ గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున జిల్లా ఉన్నత అధికారులు ఆర్ అండ్ బి అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకొని, ప్రయాణికుల ప్రాణాలు కాపాడాలని కోరుతున్నారు.



# నిమజ్జనం ప్రశాంతంగా జరగాలి

### ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి
### అధికారులు సమన్వయము గా పని చేయాలి
### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, ఆగస్టు 28 మేజర్ న్యూస్ : నిమజ్జన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. గురువారంగణేష్ నిమజ్జనం ఏర్పాట్లను డిసిపి రాజమహేంద్ర నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ లింగాల గణపురం మండలంలోని నెల్లుట్ల చెరువును గురువారం సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. చెత్త చెదారం తొలగిస్తున్న పనులను వేగవంతంగా చేపట్టాలన్నారు. ముందుగా గ్రావెల్ తో రోడ్డు నుండి నిమజ్జనం చేసే ప్రాంతం వరకు విస్తరణ చేపట్టాలని, వినాయక విగ్రహాలను తీసుకొచ్చే వాహనాలు వేరే రహదారిలో తిరిగి వెళ్లే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు.రోడ్లు భవనాల అధికారులు బారికేడ్స్ ఏర్పాటు చేయాలని, నిమజ్జనం జరిగే ప్రదేశం అంతా చదును చేయించాలని, విద్యుత్ శాఖ అధికారులు లైటింగ్ , సి.సి.కెమెరా ఏర్పాట్లు చేయాలని, మత్స్య శాఖ అధికారులు మత్స్యకారులకు విధులు




కేటాయించి విగ్రహాలను నిమజ్జనం చేసేటప్పుడు సహాయకారులుగా సేవలందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.గజ ఈతగాళ్లను కూడా అందుబాటులో సిద్ధం చేసుకోవాలన్నారు. నిమజ్జనం లో పాల్గొనే మత్స్యకారులకు గుర్తించే విధంగా టీషర్లు అందజేయాలని తెలిపారు. విగ్రహాలను నిమజ్జనం చేసే క్రేన్లు రెండు ఏర్పాటు చేసుకోవాలని దానికి నలుగురు డ్రైవర్లు తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు.వైద్య శాఖ అధికారులు మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని డాక్టరు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. సెప్టెంబర్, 02 వ తేదీ వరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. నిమజ్జనం తిలకించేందుకు వచ్చే ప్రజలను నీటి వద్దకు రాకుండా బారి కేడ్స్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.సంబంధిత అధికారులు సమన్వయంతో విధులను నిర్వహించాలని నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా అధికారులు పక్కా ప్రణాళికతో చేపట్టాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ , నీటిపారుదల శాఖ ఎస్ ఈ సుధీర్ ఆర్డిఓ గోపిరామ్, జనగామ, లింగాల ఘన్పూర్ తాసిల్దార్లు హుస్సేన్, రవీందర్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు ఆర్ అండ్ బి డి.ఈ. అశోక్, మత్స్యశాఖ అధికారి రాణా ప్రతాప్, జిల్లా పంచాయతీ అధికారి స్వరూప, తదితర అధికారులు పాల్గొన్నారు.

# రేవంత్ ది మోసం... కెసిఆర్ ది వైఫల్యం

### వృద్ధులు, దివ్యాంగులను మోసగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
### పింఛన్ పెంపు పై చంద్రబాబును చూసి వారు నేర్చుకోవాలి
### పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ



వర్ధన్నపేట ఆగస్టు 28 మేజర్ న్యూస్ సూర్య: అధికారంలోకి రాగానే పింఛన్ పెంచుతామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేశారని ప్రతిపక్ష నేత హోదాలో ఉన్న మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీలో ఈ విషయాన్ని ప్రశ్నించకుండా వైపల్యం చెందారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ అన్నారు. పింఛన్ పెంచాలని కోరుతూ సెప్టెంబర్న 9 హైదరాబాదులో మహా గర్జన మహాసభ నిర్వహించనున్నారు. అందులో భాగంగా గురువారం వర్ధన్నపేట మండలంలోని ఉప్పరపల్లి క్రాస్ రోడ్ లో ఉన్న కల్యాణలక్ష్మి గార్డెన్స్ లో వర్ధన్నపేట నియోజకవర్గ సన్నాహక సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీ మేరకు పింఛన్ పెంచుతారా లేదా రాజీనామా చేస్తారా అని సీఎం రేవంత్ రెడ్డిని మందకృష్ణ మాదిగ ప్రశ్నించారు. ప్రతిపక్ష నేత కేసిఆర్ ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారని ఆరోపించారు. ఆసరా చేయూత పెన్షన్లు పెంచే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. వృద్ధులకు, వితంతువు, ఒంటరి మహిళలకు, చేనేత, బీడీ కార్మికులకు పెన్షన్లు రూ.2000ల నుంచి రూ.4000ల వరకు దివ్యాంగులకు పెన్షన్ రూ.6000 లకు పెంచాలని, పెంచుతామని ఇచ్చిన హామీలు సీఎం రేవంత్ రెడ్డి అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలైనా ఇంకా పెన్షన్ పెంచలేదని విమర్శించారు. పక్క రాష్ట్రంలో ఆసరా



పెన్షన్లు రూ.4000లు, దివ్యాంగులకు పెన్షన్ రూ. 6000 పెంచారాని గుర్తు చేశారు , కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ప్రశ్నించవలసిన ప్రధాన ప్రతిపక్షం ఫామ్ హౌస్ లకు పరిమితి అయిందని, ఫామ్ హౌస్ లకు పరిమిత అయిన ప్రతిపక్షం అవసరమా అని ప్రశ్నించారు .అటు ముఖ్యమంత్రి ఇటు ప్రత్యక్ష నేత కేసీఆర్ ఇద్దరు బాధ్యతను విమర్శించారు రేవంత్ రెడ్డి, కేసీఆర్ ఇద్దరు కూడా భూస్వాములే భూస్వాములకే కొమ్ముకాస్తారని పేద వర్గంలో పుట్టిన ఇద్దరికీ పేద ప్రజల కష్టాలు తెలియని విమర్శించారు ,ఈ ఇద్దరు పక్క రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాన శిష్యులని అతని చూసి నేర్చుకోవాలని ఎందుకంటే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలని అధికారంలోకి రాగానే చంద్రబాబు అమలు చేశారని అక్కడ వృద్ధులు దివ్యాంగులు సంతోషంతో ఉన్నారని గుర్తు చేశారు వచ్చేనెల 9 హైదరాబాదులో పెద్ద ఎత్తున మహా గర్జన సభను నిర్వహిస్తున్నట్లు ఈ సభకు వేలాదిగా వృద్ధులు దివ్యాంగులు తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి వైకే. విశ్వనాథ్ మాదిగ, వరంగల్ జిల్లా ఇన్చార్జి వంగూరి ఆనంద్ మాదిగ, రాయపర్తి మండల ఇంచార్జ్ మాసాని గోపాల్ మాదిగ, అయినవోలు మండల ఇన్చార్జ్ గోలి సుధాకర్ మాదిగ, రాయపర్తి మండల కో ఇంచార్జ్ జిల్లా ధర్మయ్య మాదిగ, వర్ధన్నపేట మండల ఇన్చార్జ్ అయిత రాజుమాదిగ, వర్ధన్నపేట ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎర్ర సంతోష్ మాదిగ, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు ముత్యాల మల్లేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు చాడ కరుణాకర్ మాదిగ, పర్వతగిరి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బర్ల యాకయ్య మాదిగ, ఎం.ఎస్.పి పర్వతగిరి మండల అధ్యక్షులు బొమ్మెర రాజు మాదిగ, రాయపర్తి ఎంఎస్పి మండల అధ్యక్షులు వర్షపాక కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు జంపి మాదిగ, దివ్యాంగులు దుగ్యాల భాస్కర రావు, బిర్రు హైమావతి, పాల్గొన్నారు .



# ట్రాన్స్ జెండర్లు ఆత్మగౌరవంతో జీవించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
### ప్రభుత్వం నుండి సంపూర్ణ సహకారం ఉంటుంది

వరంగల్, ఆగస్టు 28, న్యూస్ సూర్య: ట్రాన్స్ జెండర్లు ఆత్మగౌరవంతో జీవించేందుకు సంపూర్ణ సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారం కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్ ల సంక్షేమానికి చర్యలు చేపడతామన్నా రు. ఆధార్ కార్డు లేని వారికి ఆధార్ కార్డు జారీ తో పాటు ఆధార్ కార్డులో పేరు, జెండర్ మార్చుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ట్రాన్స్ జెండర్ లందరికీ గుర్తింపు కార్డులను, రేషన్ కార్డులను అందజేస్తామన్నారు. ట్రాన్స్ జెండర్లలో వికలాంగులకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు కి చర్యలు చేపడుతామని తెలిపారు. ట్రాన్స్ జెండర్లకు కార్మిక శాఖ ద్వారా లేబర్ కార్డులను అందిస్తామన్నారు.ఎంజిఎం ఆసుపత్రిలో ట్రాన్స్ జెండర్ లకు వారంలో ఒకసారి చికిత్స జరిగేలా ప్రత్యేక ఓపిని కూడా ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. స్వశక్తి మహిళా తరహాలో ట్రాన్స్ జెండర్లు సంఘాలు ఏర్పడితే వ్యాపార యూనిట్లకు ఏర్పాటు రుణాలు అందిస్తామన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జడ్పీ సీఈఓ, డి ఆర్ డి ఓ రామిరెడ్డి, డి డబ్ల్యు ఓ రాజమణి, ట్రాన్స్ జెండర్ల కమ్యూనిటీ అడ్వైజర్ ఈవి శ్రీనివాసరావు, ట్రాన్స్ జెండర్ ల రాష్ట్ర అధ్యక్షురాలు ఓరుగంటి లైలా, సభ్యులు అశ్విని, రీమిష, పూర్ణిమ రెడ్డి, నక్షత్ర త్రిపుర, శాస్త్రి, జాహ్నవి, తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదకర స్థితి లో ఉన్న నివాసాల నుండి ప్రజలను ఖాళీ చేయించాలి

### నగర మేయర్ గుండు సుధారాణి
### కమిషనర్ తో కలిసి శిథిల గృహాల పరిశీలన





వరంగల్ టౌన్, ఆగస్టు 28 మేజర్ న్యూస్ సూర్య: వర్షాకాలం నేపథ్యం లో ప్రమాదకర స్థితి లో ఉన్న నివాసాల నుండి ప్రజలను ఖాళీ చేయించాలని నగర మేయర్ గుండు సుధారాణి టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి వరంగల్ పరిధి లోని సి కే ఎం హాస్పిటల్ వెనుక వైపు గల పురాతన పాఠశాల భవనాన్ని మెదరివాడ లో తొలగించిన గృహాన్ని ఇరువురు పరిశీలించి సమర్థవంతం గా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ బల్దియా పరిధి లో 495 ప్రమాదకర గృహాలను గుర్తించి వాటికి నోటీసులు ఇవ్వడం జరిగిందని అత్యంత ప్రమాదకరం గా ఉన్న 180 గృహాల నుండి ప్రజలను ఖాళీ చేయించడం జరిగిందని అన్నారు. 25 గృహాలను తొలగించడం జరిగిందని, మరి కొన్ని నిర్మాణాల స్థిరత్వాన్ని నిర్ధారించడానికి ఇంజనీరింగ్ విభాగం వారికి నివేదించడం జరిగిందని వారు తెలిపారు. ఆయా నిర్మాణాలను క్షేత్ర స్థాయి లో పరిశీలించి స్థిరత్వాన్ని నిర్ధారణ జరిపి తొలగించడమా, మరమత్తులు చేసుకునేలా సదరు యాజమాన్యాలకు సూచించడమా అత్యంత ప్రమాదం గా ఉంటే వారిని వెంటనే ఖాళీ చేయించి కూల్చివేయడం జరుగుతుందని ఇందుకు అయ్యే ఖర్చును సదరు యాజమాన్యాలు భరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రాణ, ఆస్తి నష్టం కలుగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఈ సందర్భం గా మేయర్ తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, ఇన్చార్జ్ సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఇంచార్జి ఈ ఈ సంతోష్ బాబు, ఏ సి పి ప్రశాంత్ ,టి పి ఎస్ లు అనిల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జక్కలొద్ది మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ

## ఎంపీ, కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు

వరంగల్, ఆగస్టు 28, మేజర్ న్యూస్ సూర్య: ఖిలా వరంగల్ మండలం జక్కలొద్ది లోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజులతో కలసి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు విద్యార్థుల హాజరు తో పాటు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నారా అని ఆరా తీశారు.తరగతి గదులను, వంటశాలలను, స్టోర్ రూంను తనిఖీ చేశారు. టాయిలెట్స్, హాస్టల్ ప్రాంగణం, వంట చేసే ప్రాంతాలను, స్టోర్స్ లోని సరుకులను పరిశీలించారు. తాజా సరుకులను అందించాలని, హాస్టల్ లోపల, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.విద్యార్థుల యోగక్షేమాలు, వారికి కావలసిన అవసరాలను అడిగి తెలుసుకుని విద్యార్థుల వివిధ సబ్జెక్టుల పఠన సామర్థ్యాన్ని పరిశీలించి విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాల గురించి విద్యార్థులతో మాట్లాడారు.విద్యార్థుల విద్య ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు.ఎలాంటి ఆటలు ఆడుతారని అడిగారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని తెలిపారు. భవిష్యత్తులో మీరేం అవుతారని, మీ ఆశయం ఏమిటని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వ్యక్తిత్వ వికాసం పెంపొందించే మంచి మాటలు చెబుతూనే జీవిత లక్ష్యం ఏమిటని కుశల ప్రశ్నలను సంధించి విద్యార్థుల నుండి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఇష్టపడి చదవాలని, మానసిక ఒత్తిడికి గురికావొద్దని సూచించారు. విద్యార్థుల భవిష్యత్ లక్ష్య సాధనకు ఇంటర్మీడియట్ దిక్సూచి అని తెలిపారు. ఈ సందర్భంగా భవనం పై నుండి వర్షపు నీరు కారుతున్నట్లు గమనించి వెంటనే ఇంజినీరింగ్ అధికారులతో మరమ్మతులు చేయించాలని ఆదేశించారు.అనంతరం పాఠశాల భవనం పై నుండి రంగశాయిపేట దామెర చెరువును ఎంపీ, కలెక్టర్, ఎమ్మెల్యే పరిశీలించి, చెరువు నీటి సామర్థ్యం, ఆయకట్టు, విస్తీర్ణం తదితర ఇరిగేషన్



అధికారులను అడిగి తెలుసుకుని చెరువు కట్ట బలోపేతానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అంతకుముందు ఎంపీ, కలెక్టర్ లు చిన్నవడ్డేపల్లి వెనుక భాగం కాశిబుగ్గ లో చెరువును పరిశీలించి ఆక్రమణకు గురికాకుండా వెంటనే ఎఫ్ టి ఎల్ హద్దులు ఏర్పాటు చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు వరద నీటితో జలమయము కాకుండా నివారించేందుకు డ్రైన్స్ ఏర్పాటుకు తగు చర్య నిమిత్తం ప్రతిపాదనలు సమర్పించాలని జిడబ్ల్యూ ఎంసీ అధికారులను ఆదేశించారు. కార్యక్రమాల్లో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి రమేష్, నీటిపారుదల శాఖ ఈఈ శంకర్, డీఈ మధుసూదన్, తహసీల్దార్ నాగేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపల్ భిక్షపతి, జిడబ్ల్యూ ఎంసీ, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.







## 31వ తేదీలోగా వసతులు సమకూర్చాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### జేఎన్ఎస్ స్టేడియంలో తాత్కాలిక స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాట్ల పరిశీలన



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 28, మేజర్ న్యూస్ : 31వ తేదీలోగా వసతులు సమకూర్చాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిస్ అన్నారు. గురువారంహనుమకొండ లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ తాత్కాలిక ప్రారంభానికి అవసరమైన సదుపాయాలను కలెక్టర్ స్నేహ శబరీష్ క్షేత్ర స్థాయిలో పర్యటించి వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేడియం ఆవరణలో ఉన్న హాస్టల్ భవనాలు, అవుట్ డోర్, క్రీడా మైదానాలను పరిశీలించి వాటిలో చేపట్టాల్సిన మరమ్మత్తులు, కల్పించాల్సిన సదుపాయాలను విద్యార్థులకు క్రీడా సదుపాయాలు ఈనెల 31వ తేదీలోగా ఏర్పాట్లు సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా డివైఎస్ఓ అశోక్ కుమార్ ను ప్రస్తుతం ఏర్పాటు చేసిన మౌలిక వసతుల గురించి చర్చించారు. అలాగే జేఎన్ఎస్ స్టేడియం ఆవరణలో విద్యార్థులకు హాస్టల్ వసతిలో ఉండాల్సిన సదుపాయల కల్పనకు, ఇండోర్, అవుట్ డోర్ క్రీడా సదుపాయాలు, పరికరాల ఏర్పాటుకు, అవసరమైన మరమ్మత్తులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అధికారులు ఇ.ఇ. ఆర్అండ్ బీ సురేష్, నరేందర్ రెడ్డి, కోచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా పటిష్ట ఏర్పాట్లు

### ఎంపీ డాక్టర్ కడియం కావ్య, సిపి సన్ ప్రీత్ సింగ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయితో కలిసి నిమజ్జన ప్రాంతాల పరిశీలన

వరంగల్, ఆగస్టు 28 మేజర్ న్యూస్ సూర్య: గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా పటిష్ట ఏర్పాట్లు చేయాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య, సిపి సన్ ప్రీత్ సింగ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలు అధికారులను ఆదేశించారు. గురువారం వారు జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయితో కలసి



వరంగల్ నగరంలోని చిన్న వడ్డేపల్లి చెరువు తదితర గణేష్ నిమజ్జన ప్రాంతాల్లో చేస్తున్న ఏర్పాట్లను క్షేత్ర స్థాయి లో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 5న నిమజ్జనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం గణేష్ నిమజ్జమం సులభంగా జరుగుటకు నిమజ్జన ప్రాంతాల్లో బ్యారీకేడింగ్



ను ఏర్పాటు చేయాలని, తగినంత క్రేన్లు, విగ్రహాల నిమజ్జనానికి సరిపోను తెప్పలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. కోట చెరువులో నిమజ్జనం నిషేదించబడినందున చిన్న వడ్డేపల్లి చెరువులో ఎక్కువ విగ్రహాలు వచ్చే ఆస్కారం ఉన్నందున నిమజ్జనం సమయంలో రద్దీని నియంత్రించడం, ప్రజల భద్రత వంటి అంశాలపై దృష్టి సారించాలని అధికారులకు వారు సూచించారు. ఆయా నిమజ్జన ప్రాంతాల్లో శానిటేషన్, తగినంత హై మాస్ట్ లైటింగ్, మంచినీటి సౌకర్యం, ఏర్పాట్లు ఉండేలా చూడాలని జిడబ్ల్యూ ఎంసీ



అధికారులను ఆదేశించారు. జిడబ్ల్యూ ఎంసీ, నీటిపారుదల, విద్యుత్, అగ్నిమాపక పోలీసు శాఖల అధికారుల సమన్వయంతో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరుగకుండా చూడాలని అన్నారు. నిమజ్జనం ప్రశాంత వాతావరణం లో జరిగే విధంగా చూడాలని, చెరువులో నీటి మట్టం ఎక్కువగా ఉన్నందున గజ ఈతగాళ్లు అందుబాటు లో ఉండేలా సంసిద్ధం గా ఉండాలని తెలిపారు. అధికారులు సమన్వయంతో నిమజ్జన ప్రాంతాలలో ఏర్పాట్లను పూర్తి చేసి విధులను నిర్వర్తించాలన్నారు. నిమజ్జన ప్రదేశాలలో తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. వాహనాల రాకపోకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా ప్రశాంతంగా నిమజ్జనం జరిగేలా అన్ని చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, డీసీపీలు రాయల ప్రభాకర్, షేక్ సలీమా, వరంగల్ సబ్ డివిజన్ ఎస్పి శుభం ప్రకాష్, రెవెన్యూ, జిడబ్ల్యూ ఎంసీ, నీటిపారుదల, విద్యుత్, పోలీసు , సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల సమస్యలపై అఖిలపక్షం ఆధ్వర్యంలో

# ఆందోళనలకు సిద్ధం



### 30వ తేదీన ఎమ్మెల్యేతో చర్చలు

వెంకటాపురంనూగూరు ఆగస్టు 28 సూర్య మేజర్ న్యూస్ : మండలంలో అధ్వానంగా ఉన్న రోడ్ల సమస్యలపై ఆందోళన పోరాటాలకు సన్నద్ధంగా ఉండాలని అఖిలపక్షం సమావేశం తీర్మానించింది గురువారం నాడు స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో వేల్పూరి లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ రోడ్ల సమస్యపై ఎమ్మెల్యేతో పాటు జిల్లా మంత్రి సీతక్కతో పలుదపాలు చర్చలు జరిపామని ప్రజల ఎదుర్కొంటున్న రోడ్లు, బస్సు సౌకర్యాలపై ఉన్నత అధికారుల దృష్టికి పలుసార్లు తమ పార్టీ నాయకత్వం తీసుకువెళ్లిందని, అఖిలపక్షంతో తాము కూడా సమస్య పరిష్కారం కొరకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు ఈనెల 30న ఎమ్మెల్యే తో అఖిలపక్ష నాయకులతో చర్చలు జరిపిస్తామని హామీ ఇవ్వడం జరిగిందిబిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంపా రాంబాబు మాట్లాడుతూ అఖిలపక్ష ఆధ్వర్యంలో ఎమ్మెల్యేతో పాటు జిల్లా ఉన్నతాధికారులను కలిసి మెమొరాండాలు అందజేయాలని తదుపరి ప్రభుత్వం స్పందించేదాన్ని బట్టి రోడ్ల సమస్యలపై కార్యచరణ చేపట్టాలని అన్నారు టిడిపిమండల అధ్యక్షుడు తాళ్లూరి లక్ష్మణరావు మాట్లాడుతూ రోడ్ల సమస్యపై ఇప్పటికే ఆందోళన పోరాటాలు చేయడం ఆలస్యమైందని మండల ప్రజలకు ప్రధాన సమస్యగా ఉన్న ఈ సమస్యపై త్వరగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని దానికి తమ పార్టీసిద్ధంగా ఉంటుందని అన్నారు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు మాట్లాడుతూ రోడ్ల సమస్యపై నిరసనలు, ధర్నాలు, రాస్తారోకులు, మండల బంద్ కు మండలంలోని ప్రజలందరూ సహకారంతో విజయవంతమైనని భవిష్యత్తులో అన్ని రాజకీయ పార్టీలు కలుపుకొని రోడ్ల సమస్యపై పరిష్కారానికై ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని హాజరైన రాజకీయ పార్టీల నాయకులందరూ తమ అభిప్రాయం వెల్లడించారని 30వ తేదీన ఎమ్మెల్యేతో అఖిలపక్షం నాయకులు చర్చించి కార్యాచరణ ఉంటుందని రోడ్ల సమస్యల పరిష్కారానికి పోరాటంలో కలిసివచ్చే ప్రజా సంఘాలను కలుపుకొని పోతామని ఈ పోరాటాలకు ఆందోళనకు మండల ప్రజానీకం అందరూ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గార్లపాటి రవి, బి ఆర్ఎస్ నాయకులు డ(్రా దామోదర్ ముడుంబ శీను, తెలుగుదేశం సీనియర్ నాయకులు ఆత్మకూరు పట్టాభి, సిపిఎం నాయకులు కుమ్మరి శీను, కట్ల నరసింహ చారి, చిట్టెం ఆదినారాయణ, కొగిల మాణిక్యం, మార్కెట్ కమిటీ సభ్యులు యాలం సాయి తదితరులు పాల్గొన్నారు.





# వీహెచ్‌పీఎస్ 18వ ఆవిర్భావ దినోత్సవం

### సెప్టెంబర్ 9 వ తారీకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో జరిగే మహా గర్జనను విజయవంతం చేయాలని

### ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ రాష్ట్ర నాయకులు , ములుగు జిల్లా ఇంచార్జి తడుగుల విజయ్ మాదిగ

జేడీ మల్లంపల్లి, ఆగస్టు 28( మేజర్ న్యూస్ సూర్య): పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ములుగుజిల్లా మల్లంపల్లి మండల లో బొమ్మిని రాజయ్య ఆధ్వర్యంలో వీహెచ్‌పీఎస్ 18 వ ఆవిర్భావ దినోత్సవం ను స్వీట్స్ పంపిణీ చేసుకొని ఘనంగా నిర్వహించడం జరిగింది తదనంతరం జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ రాష్ట్ర నాయకులు , ములుగు జిల్లా ఇంచార్జి తడుగుల విజయ్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 2007వ సంవత్సరం వికలాంగుల హక్కుల పోరాట సమితి ని ఏర్పాటు చేయడం జరిగింది.18 సంవత్సరాలుగా వికలాంగుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చెయడం వలన 200 రూపాయల పింఛన్ ఈరోజు 4000 రూపాయలు సాధించడం జరిగింది వికలాంగులు తీసుకోవడం జరుగుతుంది. రాజకీయ రంగంలో మరియు సంక్షేమ పథకాలలో ఉద్యోగాలలో వారికి 5% రిజర్వేషన్ సాధించడం కోసం మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల మరియువృద్ధులు , వితంతువుల గీత బీడీ కార్మికుల పింఛన్ ను 2000 రూపాయల పింఛన్ 4000 ఇవ్వాలని 4000 రూపాయల పెన్షన్ 6000లకు పెంచాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 9 తారీకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో జరిగే మహా గర్జనను విజయవంతం చేయాలని కోరినారు.ఈ కార్యక్రమంలో ఋఖీ మండల నాయకులు లద్దు నూరి రాజశేఖర్ మాదిగ.ఋఖీ మండల నాయకులు తూర్పాటి శ్రీనివాస్.బానోతు యాకూబ్. ఎండి పాషా సింగ్.నరేందర్ అల్లెపు శ్రీకాంత్.గోల్కొండ ఓదెలు.కొమురయ్య.ఆనబోయిన మహేందర్. దోలోతుబాబు కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు



## ఓటర్ల జాబితా పై అభ్యంతరాలు తెలపాలి

### ఎంపిడిఓ - పాక శ్రీనివాసులు



గీసుగొండ ఆగస్ట్ 28 మేజర్ న్యూస్ (సూర్య)మండల పరిషత్ కార్యాలయాౌ తో పాటు 21 గ్రామాల్లో ఫోటోతో కూడిన ఓటర్ల ముసాయి జాబితాను ఆయా గ్రామాల్లో పంచాయితి కార్యదర్శులు గురువారం నోటీస్ బోర్డులో పెట్టారని ఇన్చార్జి ఎంపిడిఓ పాక శ్రీనివాస్ లు తెలిపారు. గ్రామ పంచాయతీ వార్డు ల వారీగా ఓటర్ల జాబితా పై ఎమైన అభ్యంతరాలు ఉంటే 30 వ తేది వరకు తెలపాలన్నారు.ప్రతినిధులతో మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 30న అన్ని పార్టీల ప్రతిిధులతో సమావేశాన్ని నిర్వహిస్తామని అన్నారు.జిల్లా పంచాయితి అధికారి అనుమతితో సెప్టెంబర్ 2 న ఓటర్లు తుది జాబితాను గ్రామాల్లో ప్రకటిస్తామన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకారం మండలములోని 21 గ్రామాల్లో 28908 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 13979, స్త్రీ లు 14928,థర్డ్ జెండర్ 01 గా ఉన్నారని ఎంపిడిఓ శ్రీనివాస్ లు తెలిపారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### భారీ వర్షాలు కురిసే అవకాశముందని
### వాతావరణ శాఖ హెచ్చరిక జారీ
### జిల్లా ఎస్పీ డాక్టర్ శబరి

ములుగు, సూర్యప్రతినిధి ఆగస్టు 28 (మేజర్ న్యూస్): జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు, గోదావరి, జంపన్న వాగు పరివాహక ప్రాంతాలలో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ కోరారు. గురువారం ఈ మేరకు ఎస్పీ ప్రకటన విడుదల చేశారు. ప్రజలు వరద నీటి ప్రవాహంలో ఉన్న వంతెనలు, కల్వర్టులు, రహదారులపై నుంచి దాటరాదని సూచించారు. శిధిలావస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండకూడదని, తడిగా ఉన్న విద్యుత్ కరెంట్ పోల్స్, ట్రాన్స్ఫార్మర్లు తాకరాదని, గ్రామాల్లో చేపల వేటకు ఎవ్వరూ వెళ్లరాదని, అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని, వరద ప్రవాహాల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది సూచనలు తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంలో ములుగు జిల్లాలో పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉంచబడిందని, ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా వాటిని ఎదుర్కొనేందుకు పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని వివరించారు. ముంపు ప్రాంతాల్లో తక్షణ సహాయ చర్యల కోసం జిల్లా విపత్తు ప్రతిస్పందన దళాలను ఏర్పాటు చేసామని తెలిపారు. ఎటువంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు ప్రజలు పోలీస్ సహాయం పొందేందుకు డయల్ 100 ను వినియోగించుకోవాలని





తెలియజేస్తున్నాము. ములుగు మీదుగా ఏటూరునాగారం, వెంకటాపురం, వాజీడు, మంగపేట మండలాలు వెళ్లే ప్రయాణికులు, బోగోత జలపాతం విక్షించే పర్యాటకులు కూడా వర్షాలు తగ్గే వరకు తమ ప్రయాణాలను తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలని ఎస్పి సూచించారు. భారీ వర్షం వలన ముంపు ప్రాంతం లో ఉన్నటువంటి ప్రాజెక్ట్ నగర్ లోని 10 కుటుంబాలను పునరావాస కేంద్రంకి తరలించగా, వారిని బుధవారం రాత్రి ములుగు శబరిష్ పరామర్శించి వారికి ఫ్రూట్స్ అందజేశారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బుధవారం అర్ధరాత్రి వరకు బందోబస్త్ లో ఉన్నటువంటి సిబ్బంది ని ఆకస్మికంగా తనిఖీ చేసి, వారికి తగిన సూచనలు చేసిన ఎస్పీ జిల్లా పోలీస్ యంత్రాంగన్ని అప్రమత్తం చేసినారు. భారీ వర్షాల కారణంగా ములుగు జిల్లాలో పలు ప్రాంతాల్లో వాగుల వరద ప్రవాహం పెరిగి రహదారుల పై వరద కొనసాగుతోంది. ములుగు పోలీస్ స్టేషన్ పరిధి సర్వపూర్ శివారులో బొగ్గులవాగు వరద ప్రవాహం పెరిగి రహదారి మీదుగా వరద ప్రవహిస్తోందని ఈ క్రమంలో డైవర్షన్ రూట్ జగ్గన్నగూడెం వైపు ప్రయాణం చేసే వారు అంకన్నగూడెం మీదుగా వెళ్లాలని సూచించారు. అలాగే వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెళ్తుర్లపల్లి నుండి కొండాపూర్ వెళ్లే రహదారిలో మోరంచ వాగు వరద ప్రవాహం పెరిగి రహదారి మీదుగా ప్రవహిస్తోంది. డైవర్షన్ రూట్ కొండాపూర్ వెళ్లేవారు ఘన్పూర్ – ధర్మారావు పేట మీదుగా ప్రయాణించాలి. పస్రా పోలీస్ స్టేషన్ పరిధిలో పస్రా నుండి ఏటూరునాగారం వెళ్లే మార్గంలో జలగలంచ వాగు వరద ప్రవాహం పెరిగి రహదారి మీదుగా ప్రవాహం ప్రవహిస్తుంది. డైవర్షన్ రూట్: ఏటూరునాగారం వెళ్లే వారు పస్రా – నార్లపూర్ – మేడారం రోడ్డు మీదుగా మేడారం మార్గం ద్వారా ప్రయాణించాలి. తాడ్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో చింతల్ నుండి ఎల్బాక మధ్యలో జంపన్న వాగు వరద ప్రవాహం పెరిగి బ్రిడ్జి మీదుగా ప్రవహిస్తోంది. డైవర్షన్ రూట్ ఎల్బాక, పడిగపూర్ వెళ్లేవారు మేడారం – కొంగలమడుగు మార్గం ద్వారా వెళ్లాలని, ఏటూరునాగారం పోలీస్ స్టేషన్ పరిధిలో దొడ్ల నుండి కొండయి మధ్యలో జంపన్న వాగు వరద ప్రవహం పెరిగి రాకపోకలు నిలిచిపోయాయి. కొండయి గ్రామం వెళ్లే వాళ్ళ కోసం పడవ సౌకర్యం కలదు. ఎలిశెట్టిపల్లి నుండి చలిపాక మధ్యలో జంపన్న వాగు వరద ప్రవహం పెరిగి రాకపోకలు నిలిచిపోయాయి, చలిపాక గ్రామం వెళ్లే వాళ్ళ కోసం పడవ సౌకర్యం ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు







# హామీల అమలులో చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం

### యూరియా కొరత పాపం బిజెపి దే.
### వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్
### నరకుడు వెంకటయ్య

వర్ధన్నపేట ఆగస్టు 28 (మేజర్ న్యూస్ సూర్య): తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తుందని ప్రజలకు ఎం ఇచ్చిందో, ఎం చేసిందో నియోజకవర్గంలోని గ్రామాలలో తిరుగుతే తేలుస్తుందని వర్ధన్నపేట ఏఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోషల వెంకన్నగౌడ్ లు అన్నారు. గురువారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మూరియ పంపిణీ విషయంపై కేంద్ర మంత్రి కిషన్రెడ్డి ఆపరేషన్ సింధూరుతో విదేశాల నుంచి రావ డానికి ఇబ్బందులు ఇబ్బందులు ఏర్పాడయని ప్రకటించారన్నారు. బిజెపి నాయకులు మాత్రం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం పంపిణి ప్రక్రియ సమర్థవంతంగా చేయకపోవడం వల్ల యూరియ కొరత ఏర్పాడిందని రైతులను రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందజేయడం, సబ్సిడిపై గ్యాస్ పంపిణి, రైతులకు రుణామాఫీ, రైతుబంధులాంటి ఎన్నో పథకాలకు రూపాకల్పన చేసి అందిస్తుండడంతో



తమకు భవిష్యత్లో పుట్టగతులు ఉండవు అని బావించి తప్పుడు ప్రకటనలకు తెరతీశారన్నారు. వర్ధన్నపేట మున్సిపలిటిలోని 12 స్థానాల్లో 2స్థానాలైన గెలువగలగాని సవాలు విసిరారు.

# వరద ముప్పు ప్రాంతాలను పరిశీలించిన అధికారులు



### ముప్పు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### డిప్యూటీ తాహసిల్దార్ సురేష్ బాబు ,ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి

తాడ్వాయి ఆగస్టు 28మేజర్ న్యూస్ సూర్య : వరద ముప్పు ప్రాంతాలను గురువారం డిప్యూటీ తాహసిల్దార్ సురేష్ బాబు, ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.గురువారం మండలంలోని జనగాలంచ,మొండియాలతోగు జాతీయ రహదారిని జంపన్న వాగు, కొంగలమడుగు, ఊరటం,ఎల్బాక, పడిగాపూర్,పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరు కూడా బయటికి వెళ్లొద్దని, భారీ వర్షాల కారణంగా చేపల వేటకు, పశువు కాపర్లు అప్రమత్తంగా ఉండాలని పలు గ్రామాలలో గ్రామ పంచాయతీల వారీగా అందరిని అప్రమత్తం చేశారు.మరో రెండు రోజులు అల్పపీడనం కొనసాగుతున్నడంతో అప్రమత్తంగా ఉండాలని గర్భిణీ స్త్రీలు, ఆశా వర్కర్లకు తగు సూచనలు చేశారు. వారి వెంట ఎంపీ ఓ శ్రీధర్ రావు, పోలీస్ సిబ్బంది,



రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం సరైందికాదు

### బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి

### మా ఊరి సంత షెడ్లను కూల్చివేయడం పట్ల నిరసన

గణపురం రూరల్ ఆగస్టు 28 మేజర్ న్యూస్ సూర్య: అభివృద్ధి పేరుతో ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం సరైన పద్ధతి కాదని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో వారసంత దగ్గర గత ప్రభుత్వం నిర్మించిన మా ఊరు సంత పబ్లిక్ టాయిలెట్స్ సుమారు 25 లక్షలతో నిర్మాణం చేపట్టిన షెడ్లను కూల్చివేయడం పట్ల బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా గుత్తేదార్ జెసిబి సహాయంతో వాటిని ధ్వంసం చేయగా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు మోతె






కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సంఘటన స్థలానికి చేరుకొని జెసిబి ని ఆపి హెచ్చరించడం జరిగింది.ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన గుత్తేదారిపై చట్టరీత్యా చర్య తీసుకోవాలని, అలాగే స్థానిక ఎమ్మెల్యే గత ప్రభుత్వ గుర్తులను చెరిపేసే దురుద్దేశంతో వీటిని ధ్వంసం చేయడం సరైన విధానం కాదని స్థానిక మండల వాసిగా అభివృద్ధికి మా పూర్తి సహకారం ఉంటుందని కానీ అభివృద్ధి పేరుతో ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే ఊరుకునేది లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ కట్ల ప్రశాంతి శంకరయ్య, పల్లెబోయిన సదయ్య, మాజీ ఎంపిటిసి మంద అశోక్ రెడ్డి, నాయకులు ఎల్లబోయిన భద్రయ్య, మామిండ్ల సాంబయ్య, ఇమ్రాన్, సింహాచలం, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## ఊరు వాడ కొలువుదీరిన బొజ్జ గణపయ్యలు


### భారీ వర్షం లోను కొనసాగిన ఊరేగింపులు

### భక్తిశ్రద్ధలతో ప్రారంభమైన పూజలు



గణపురం,రూరల్ ఆగస్టు 28 మేజర్ న్యూస్ సూర్య: గణపతి చతుర్థిని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా గణపతి మంటపాల్లో ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో బొజ్జ గణపయ్య విగ్రహాలను ప్రతిష్ఠించారు. బుధవారం భారీ వర్షం కురుస్తున్నప్పటికీ స్వామివారిని ఊరేగింపుగా తీసుకెళ్లి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మంటపాల్లో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. నవరాత్రులను పురస్కరించుకొని ఉత్సవ కమిటీలు భారీ ఏర్పాట్లు చేశారు. మొదటిరోజు పెద్ద సంఖ్యలో భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని ప్రసాదాలను పంపిణీ చేశారు.





# పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



### మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘనపూర్, ఆగస్టు 28,మేజర్ న్యూస్(సూర్య):పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మాజీ ఉపముఖ్యమంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలి కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను, హాస్టల్ భవనాలను, కిచెన్, వాటర్ ప్లాంట్ లను ఎమ్మెల్యే పరిశీలించారు. పాఠశాల పరిసరాలు, టాయిలెట్స్ సరిగా లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే టాయిలెట్స్, డ్రైనేజి, స్ట్రీట్ లైట్స్ మరమ్మతులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు పూర్తి చేయాలనీ సంబందింత అధికారులను ఆదేశించారు. నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మంచినీరు కలుషితం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలుతలెత్తిన తనకు చెప్పాలని సూచించారు.వారికి అన్ని రకాల వసతులు కల్పించె బాధ్యత తనదని, బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని విద్యార్థులకు తెలిపారు. ఆదిశగా ఉపాధ్యాయులు ప్రతీ విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.



విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణులు అయ్యే విధంగాఎప్పటికప్పుడు ప్రోత్సాహించాలన్నారు. ఇంటర్ విద్యార్థులు ఎన్ఐటి, ఐఐటిలలో సీట్లు సాధించేలా శిక్షణ అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో డిఎస్ వెంకన్న,తహసిల్దార్ వెంకటేశ్వర్లు, పాఠశాల ,కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ బి. రఘుపతి,వైస్ ప్రిన్సిపాల్ రవీందర్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ జయందర్,ఫిజికల్ డైరెక్టర్ జి.శ్రీనివాస్ ,సూపరిండెంట్ శంకరమ్మ, ఉపాధ్యాయులు నర్సింహచారి,పిఈటీ లక్ష్మన్,దేవేందర్,ప్రసాద్ బాబు, సైదాబాబు,సైదులు, డాక్టర్ పవన్ కుమార్,చారి, పలిన, సరోజన, కవిత,ఉపాధ్యాయ,ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గోన్నారు.

# శ్వేతార్కలో రుషి పంచమి పూజలు

### ఆది గణపతికి సప్త ఋషులాలంకరణ

వరంగల్ లీగల్: ఆగస్టు 28: మేజర్ న్యూస్ (సూర్య)కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దివ్య క్షేత్రంలో ఋషి పంచమి పూజలను గురువారం విశేషంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారికి సింధూర వర్ణాభిషేకం అనంతరం ఆది గణపతిని సప్త ఋషుల వలె వైభవంగా అలంకరించారు. ఈ క్రమంలో ఏకాక్షర గణపతి పవమానసూక్త హోమము, మధ్యాహ్నం 12 గంటలకు రిషి పంచమి సందర్భంగా మహిళలు





తప్పకుండా పాల్గొనవలసిన ప్రత్యేక పూజ ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో భక్తులకు తీర్థ ప్రసాద వితరణ అనంతరం దేవాలయ ప్రాంగణంలోని అన్నపూర్ణ భవన్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం బ్రహ్మశ్రీ కులకర్ణి మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో నిర్వహించగా ఉత్సవాల ఇంచార్జ్ తుమ్మ శ్రీనివాస్, దేవాలయ కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఏటిసి కోర్సులతో బంగారు భవిష్యత్తు: ఏఎంసి చైర్మన్ పంతకాని తిరుమల



కాటారం, ఆగస్టు 28, మేజర్ సూర్య న్యూస్: మండల కేంద్రంలోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్(ఏటీసీ) లో గల ఆరు కోర్సులలో ప్రవేశాలు పొంది కోర్సు పూర్తి చేసిన వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ పంతకాని తిరుమల సమ్మయ్య అన్నారు. గురువారం సెంటర్ ను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఐటిఐ ప్రిన్సిపల్ , సిబ్బందితో సమావేశమై కోర్స్ వివరాలు ,ఖాళీ సీట్ల అంశాలపై చర్చించారు. రెండు రోజుల్లో పూర్తిస్థాయి అడ్మిషన్లు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మాట్లాడుతూ మారుమూల గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన ధ్యేయంగా మంత్రి శ్రీధర్ బాబు గారు ఏటీసీ టెక్నాలజీ కోర్సులను అందుబాటులోకి తేవడం జరిగిందని, పదవ తరగతి , ఇంటర్మీడియట్ పూర్తయిన యువతీ యువకులంతా ఈ సదవకాశాన్ని వినియోగించుకొని ,ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందాలని కోరారు. కోర్సు పూర్తయిన వెంటనే 40వేల వేతనంతో ఉపాధి కలిగేలా మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక ప్రణాలికలు రూపొందించారని తెలిపారు. మొదటిసారిగా కళాశాలను సందర్శించిన మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమలను అధ్యాపక బృందం శాలువతో సన్మానించారు.

## రాష్ట్రస్థాయికి ఎంపికయిన ఇల్లంద విద్యార్థులు



వర్ధన్నపేట ఆగస్టు 28 మేజర్ న్యూస్ సూర్య: ఉమ్మడి వరంగల్ జిల్లా యోగాసనా స్పోరట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 25 వ తేదిన సోమవారం హనుమకొండ లోని. శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో జరిగిన సబ్ జూనియర్- స్థాయి పోటీలలో ఇల్లంద ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రాధిక, వెన్నెల, నిహారిక, గీతాంజలి పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ట్రెడిషనల్ ఆర్టిస్ట్ ఫెయిర్, రిథమిక పేర్, స్పెయిన్ విభాగాలలో మొదటి బహుమతి ఐదు బంగారు పథకాలు, సంకీర్తన , సాయిరాంకు రెండు రజిత పథకాలు, చరణ్ కు కాంస్య పథకం గెలవడమే కాకుండా నలుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయికి సెప్టెంబర్ 5 6 7 తేదీలలో నిర్మల్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లుగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం విజయ తెలిపారు. ప్రతిభ ఘనపరిచిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణ, సుజాత, శ్రీనివాసరావు, సీతారామరెడ్డి, హాసన్ అలీ, మాధవి, మమత, సర్వను, ఉమాదేవి, శోభారాణి, రాజు, కిషోర్, అంజయ్య, శ్రీధర్ ,జ్యోతి ,స్వామి, ఫిజికల్ డైరెక్టర్ భవాని, తదితరులు ఉన్నారు.

# అంగరంగా వైభవంగా పద్మశాలీల బోనాలు



**జనగామ జిల్లా.సూర్య ప్రతినిధి ఆగస్టు 28):-** జనగామ జిల్లా కేంద్రం లో పద్మశాలి కులస్తులు బోనాల పండగను ఘనంగా నిర్వహించారు. దశాబ్దాలుగా ప్రతి సంవత్సరం సంప్రదాయ పద్ధతిగా వినాయక చవితి పండగ తర్వాత నిర్వహించే పద్మశాలీ కులస్తులు అందరు ఇంటింటికీ బోనం ఎత్తుకుని పోచమ్మ తల్లులకు మొక్కులు సమర్పించారు. ఆనవాయితీగా వస్తున్న బోనాల పండుగను అందరు ఐక్యమత్యంగా నిర్వహించారు. పోచమ్మ తల్లికి మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జనగామ పోపా కార్యదర్శి మదాసు ఎల్లయ్య జనగామ పొపా అధికార ప్రతినిధి పిట్టల సతీష్ బూరెల వెంకటేశ్వర్లు,మాదాసు శ్రీకాంత్, లగిశెట్టి ప్రభాకర్ సర్ ,లోక విఠల్ ,పిట్టల రవీందర్,,మదాసు రాజు,అమంచ రమేష్, లోక సునీల్ సాగర్, చింతకింది సత్యనారాయణ గర్దాసు సంతోష్, పిట్టల వెంకటేష్, మండల ప్రసాద్ ,తదితరులు పాల్గొన్నారు

# సిపిఎం 9 వామపక్ష పార్టీల పోరాట ఫలితంగా రైతులకు ఉచిత కరెంటు

## - సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల శేఖర్



**జనగామ జిల్లా సూర్య ప్రతినిధి ఆగస్టు28):-** నర్మెట గ్రామ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ పోరాట అమరవీరులకు నివాళులు అర్పించడం జరిగింది అనంతరం సిపిఎం మండల కమిటీ సభ్యులు పండుగ రాజారాం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు సమావేశానికి జిల్లా కార్యవర్గ సభ్యులు బొట్ల శేఖర్ హాజరై మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలుగు దేశ ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో విద్యుత్ ఛార్జీలుపెంచి విద్యుత్ ప్రైవేట్ రంగం చేయాలని కుట్రతో ప్రజలను చాలా ఇబ్బందులు పెట్టారు దానికి నిరసనగా సిపిఎం 9 వాపు పక్ష పార్టీలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఎన్నో కార్యక్రమాలు చేశారు 2000 సంవత్సరం ఆగస్టు 28 న సిపిఎం ఆధ్వర్యంలో విద్యుత్ చార్జీలు తగ్గించి ప్రైవేటు రంగం కాకుండా ఉండాలని ఉద్యోగ అవకాశాలు కల్పించాలని నినాదంతో చలో అసెంబ్లీ వెళ్లిన బషీర్బాగ్ వద్ద ప్రజలు ర్యాలీగా వెళుతున్న సందర్భంగా అక్కడి పోలీసులు కాల్పులు జరపడంతో ముగ్గురు సిపిఎం నాయకులు మరణించారు అలాగే వేల మంది కార్యకర్తలకు గాయాలయి బషీర్బాగ్ ఏరియా రక్తమయంలో నిండుకపోయినది ఈ సందర్భంగా పోరాటాలు జరుగుతున్న సందర్భంలో వివిధ జిల్లాలలో కమ్యూనిస్టు నాయకులను అరెస్టులు చేసి కేసులు పెట్టి చిత్రహింసలు పెట్టారు అయినా సిపిఎం వామపక్ష పార్టీ వెనక్కి తగ్గకుండా అనేక పోరాటాలు నిర్వహించడంతో ప్రభుత్వాలు దిగివచ్చి విద్యుత్ చార్జీలు తగ్గించి వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్తు ఇవ్వడం జరిగింది. ఆనాటి నుండి నేటి వరకు రైతులకు ఉచిత కరెంటు వస్తుందని అన్నారు అలాగే 200 యూనిట్లు కరెంటు రావడం కూడా సిపిఎం పోరాట ఫలితమే అని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బండి నాగరాజు,ఇరుగు కృష్ణమూర్తి, బెల్లి కొమురయ్య, కొలిపాక వంశీ బండి కరుణాకర్ ప్రజ్ఞాపురం సిద్ధులు ప్రజ్ఞాపురం కర్ణాకర్ ముక్కెర మల్లేష్ దండకాయల పర్వతాలు రొయ్యల కుమార్ దుద్దెడ వెంకన్న కొన్న రవీందర్ కొండ లింగం లౌక్య సుధాకర్ వన్నె బాల సిద్ధలు వన్నె మురళి లౌక్య శీను నునావత్ నరేష్ రాజారపు రాజు ప్రజ్ఞాపురం మల్లేష్ ప్రజ్ఞాపురం రమేష్ పాల్గొన్నారు.

# బయ్యారం మండలంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక పర్యటన

- అవసరమైతే తప్ప ప్రజలు బయటికి రావొద్దు
- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య ఆగస్టు 28.** జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ గురువారం బయ్యారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి,లేబర్ రూమ్,వార్డులు, మందుల స్టోర్ గది,ఈడిడి,ఐపి,ఓపీ, సిబ్బంది హాజరు,మందుల స్టాక్ రిజిస్టర్లను,పరిసరాలను పరిశీలించారు. బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని హెల్త్ సబ్ సెంటర్ల పరిధిలో షెడ్యూలు ప్రకారం వైద్య శిబిరాలు వైద్య కార్యక్రమాలు నిర్వహించాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, మాత శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకొని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు, కేంద్రం పరిధిలోని ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ పరిశీలించాలన్నారు, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) ను సందర్శించి, విద్యార్థులకు అందిస్తున్న విద్యా,బోధనలు స్వయంగా పరిశీలించి వారిని అడిగి తెలుసుకున్నారు, పిల్లల యొక్క జ్ఞానాన్ని వెలికి తీయడం కోసం ఉపాధ్యాయులు నూతన పరిజ్ఞానం వినియోగించాలని, విద్యార్థిని,విద్యార్థులు యొక్క మానసిక, ఆరోగ్య, విద్య, అంశాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశుభ్రంగా అందించాలని సూచించారు. షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, తరగతి గదులు, కిచెన్ షెడ్ ,డైనింగ్ హాల్, టాయిలెట్స్, పరిసరాలను సాలిటేషన్ చేస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. బయ్యారం - నామాలపాడు రహదారి మధ్యలో ఉన్న లోలెవల్ కాజువే(బ్రిడ్జి)ని సందర్శించి వర్షాలు కురుస్తున్న సందర్భంలో తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు తగు సూచనలు చేశారు. ప్రస్తుత వర్షాల నేపథ్యంలో బయ్యారం పెద్ద చెరువును సందర్శించారు. ప్రజలను చేపల వేటకు వెళ్లకుండా చూడాలని, చెరువు యొక్క స్థితిగతులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ నాగరాజు,డాక్టర్ విజయ్ కుమార్, ఎంపీడీవో విజయ లక్ష్మి సంబంధిత అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# విద్యుత్ అమరవీరులకు నివాళులు

## - సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,ఆగస్టు 28.** విద్యుత్ అమరవీరుల వర్ధంతి సందర్భంగా బయ్యారం మండల కేంద్రం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో కామ్రేడ్స్ బాలస్వామి, రామ కృష్ణ, విష్ణువర్ధన్‌లకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉదేశిస్తూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గౌని ఐలయ్య మాట్లాడుతూ సరిగ్గా ఇరవైఐదు సంవత్సరాల క్రితం టిడిపి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెంచి రైతులు,పేద ప్రజలపై అదనం భారం మోపడంతో చంద్రబాబు నాయుడు విధానాలకు వ్యతిరేకంగా ఆనాడు చలో అసెంబ్లీ సందర్భంగా శాంతియుతంగా జరుగుతున్నటువంటి ధర్నాను పోలీసుల లాఠీచార్జి, విచక్షణ రహితంగా కాల్పులు జరపడంతో చాలా మందికి తీవ్ర గాయాలయ్యాయి. ముగ్గురు బాలస్వామి, రామ కృష్ణ, విష్ణువర్ధన్‌లను కాల్చి చంపారని తీవ్రంగా విమర్శించారు.అదే విధంగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నూతన చట్టాలలో భాగంగా రైతుల మోటర్లకు మీటర్లను పెట్టించే కార్యక్రమం చేపడుతుంది. అలాగే దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటుపరం చేస్తూ బడా కార్పొరేట్ శక్తులకు అప్పగించి దోపిడీకి కేంద్ర ప్రభుత్వం లైసెన్సులిస్తుంది. ఇలాంటి దేశద్రోహ చట్టాలను, విధానాలను వ్యతిరేకిస్తూ ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ప్రజా వ్యతిరేకతను వ్యతిరేకంగా జరిపే అన్ని ఉద్యమాలలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుడుం వీరభద్రం,బట్టు చైతన్య, ఏపూరి వీరభద్రం, పాయసం సమయ్య,కొదుమూరి నాగేశ్వ రావు,యుగంధర్ ,శేషు, మహేష్, భిన్నమ్మ,శంకర్ పాల్గొన్నారు.

# ముల్కనూర్‌లో ఎలక్ట్రిక్ బైక్ షోరూం ప్రారంభం

**భీమదేవరపల్లి, ఆగస్టు 28(మేజర్ న్యూస్ సూర్య):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరులో ఈటుగో ఎలక్ట్రిక్ వాహనాల షోరూం ను మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎలక్ట్రిక్ మోటార్ వాహనాలు ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. కాలుష్య రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు ఎలక్ట్రిక్ వాహనాల వైపు దృష్టి పెట్టాలన్నారు. తక్కువ దూరం ప్రయాణించే వారికి ఈ వాహనాలు అణువుగా ఉంటాయని, ఒక్కసారి చార్జింగ్ చేస్తే గరిష్టంగా 120 కిలోమీటర్ల వరకు వెళుతుందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొజ్జపూరి అశోక్ ముఖర్జీ, ఊసకోయిల ప్రకాష్, మాడుగుల కొమురయ్య, ఉడుత విఠోబా, కొమురయ్య, కిరణ్, బొజ్జపూరి మురళి, వెంకటేశ్వర్లు, రణధీర్ రెడ్డి, భాస్కర్, రమణరెడ్డి పాల్గొన్నారు.



# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**- ప్రభుత్వ పాఠశాల ఆకస్మిక తనిఖీ. విస్తృత పర్యటన**

**- అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో**







**కురవి ఆగస్టు 27,మేజర్ న్యూస్ (సూర్య):** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు.గురువారం జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో కురవి మండలంలో విస్తృతం గా పర్యటించారు. ఈ మేరకు మండల ప్రత్యేక అధికారి ఎం. నరసింహస్వామి, స్థానిక తహసిల్దార్ విజయ, ఎంపీడీవో వీరబాబు, తదితర అధికారులతో కలిసి మండలంలోని నల్లెల గ్రామంలోని పెద్దచెరువు, మోదుగుల గూడెం గ్రామ పొట్లపాటి చెరువు లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వర్ష సూచనల నేపథ్యంలో చెరువులను, కాలువలను, లో లెవెల్ వంతెన,కుంటలను నిత్యం గమనిస్తూ ఉండాలని, స్థానిక అధికారులు ప్రధాన కార్య స్థానంలోనే ఉండాలని, సూచించారు, సంబంధిత ఇరిగేషన్ సిబ్బంది చెరువులకు ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు.

**ప్రభుత్వ పాఠశాల ఆకస్మిక తనిఖీ.**

మోదుగుల గూడెం జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ను ఆకస్మికంగా తనిఖీ చేశారు . ఈ సందర్భంగా పలుసూచనలు చేశారు.పిల్లలకు రుచికరమైన వేడివేడి ఆహారాన్ని డైట్ మెనూ ప్రకారం అందించాలని అన్నారు .పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, నూతన టెక్నాలజీ ద్వారా విద్యా బోధనలు అందించాలనిఆయన అన్నారు.పాఠశాల ఆవరణంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని, మధ్యాహ్నం వెజ్ బిర్యానీమెనూప్రకారంఆహారంఅందించాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులందరూ వసతి గృహాలు అంగన్వాడి కేంద్రాలు పాఠశాలలను తనిఖీ చేయాలన్నారు.కార్యక్రమంలోఇరిగేషన్ ఏఈ నరేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవి కుమార్, స్థానిక సిబ్బంది తదితరులు ఉన్నారు.

# వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహా అన్నదానం

**- గ్రామ ప్రజలకు స్వామివారి కటాక్షం ఎప్పుడూ ఉండాలి**

**- బిఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు నామాల సారయ్య గౌడ్**

**- గణేష్ని ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలి**

**- విగ్రహ దాత మర్రిపెద్ది తిరుపతి రెడ్డి**

**జనగామ జిల్లా సూర్య ప్రతినిధి ఆగస్టు 28):-** జనగామ జిల్లా పెద్దపాడు గ్రామంలో బస్టాండ్ కూడలి వద్ద గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి శ్రీ తేజ సీడ్ ఇండియా మార్కెటింగ్ డైరెక్టర్ కె శ్రీనివాసరెడ్డి మరియు వెంకటేశ్వర ఫర్టిలైజర్ జనగామ మార్కెటింగ్ డైరెక్టర్ మరిపెద్ది సరిత తిరుపతిరెడ్డి, సంయుక్తంగా విగ్రహాన్ని అందచేయడం జరిగింది, కార్యక్రమంలో భాగంగా విగ్రహ దాత సరిత తిరుపతి రెడ్డి కుమార్తె అక్షయ జన్మదినం పురస్కరించుకొని సరిత తిరుపతి రెడ్డి, నామాల మంజుల సారయ్య, గౌడ్ గురువారం రోజున గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు మోకు లక్ష్మి మల్లారెడ్డి ఆధ్వర్యంలో మహా అన్నదానం నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమంలో అన్నదాత తిరుపతి రెడ్డి, సారయ్య మాట్లాడుతూ గ్రామ ప్రజలకు స్వామివారి వారి ఆశీస్సులతో పాడి పంటలు పండి రైతులు సుభిక్షంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మచ్చ సిద్దులు, తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షుడు భూస రమేష్, యాదవ్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సరికొండ సురేందర్ రెడ్డి, తరిగొప్పుల మాజీ సర్పంచ్ సునీత సుధాకర్ రెడ్డి నామాల రాములు నామాల యాదగిరి, నామాల అశోక్,నామాల రవి అలియాస్ రాజు, పెద్ద పహాడ్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, మరియు గ్రామ ప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల నేపథ్యంలో బిఆర్ఎస్ లో చేరుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకుల పరంపర

**- గులాబీ గూటికి చేరిన మాజీ ఉప సర్పంచ్**

**పెద్దవంగర, ఆగస్టు 28, (సూర్య న్యూస్)** కాంగ్రెస్ పార్టీలో పార్టీ శ్రేణులు ఇమడలేక బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ అన్నారు..రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని కార్యకర్తలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దిశా నిర్దేశం చేశారు. గురువారం హైదరాబాదులో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కార్యాలయం నందు పెద్దవంగర మండలంలోని కాన్వాయ్ గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులను గులాబీ కండువా కప్పి పార్టీలోకి మాజీ మంత్రి దయాకర్ రావు ఆహ్వానించారు. సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ మండలంలో అన్ని సర్పంచ్ ఎంపీటీసీ స్థానాలను తప్పకుండా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులే గెలుస్తారని , ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దవంగర ముఖ్య నాయకులు పాకనాటి సునీల్ రెడ్డి, శ్రీరాం సుధీర్, సునీల్ రెడ్డ, మండల యూత్ అధ్యక్షుడు కాసాని హరీష్, మండల ఉపాధ్యక్షుడు జనగాం సత్యనారాయణ, మాజీ పార్టీ కార్యదర్శి చెన్న ప్రభాకర్ పాల్గొన్నారు.



# డీలర్ల కమిషన్ చెల్లించాలి

**- రేషన్ డీలర్ల అధ్యక్షులు అనంతగిరి వెంకన్న**

**మరిపెడ,ఆగస్టు 28 మేజర్ న్యూస్(సూర్య):** రేషన్ డీలర్లకు రావలసిన ఐదు నెలల కమిషన్ వెంటనే కేంద్ర ప్రభుత్వం విడుదల చేయాలని మండల రేషన్ డీలర్ల అసోసియేషన్ అధ్యక్షులు అనంతగిరి వెంకన్న,ప్రధాన కార్యదర్శి గంధం భద్రయ్య, కోశాధికారి ఈరగని ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మరిపెడ తహసిల్దార్ కృష్ణవేణి కి సమస్యల వినతి పత్రాన్ని అందించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు రేషన్ డీలర్లకు రావలసిన కమిషన్ చెల్లించకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడం సరైంది కాదని వెంకన్న ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఆర్థికంగా అనేక ఇబ్బందులకు గురవు తున్నామని పేర్కొన్నారు.గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం డీలర్కు 500 రూపాయలు గౌరవేతనం కింటాకు 300 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చిందని ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు బోర మల్లయ్య, అనంతగిరి రామన్న,భూక్య వెంకన్న,అనంతగిరి శ్రీనివాస్,దాసు, బానోతు బద్దు నాయక్ ఉన్నారు.




# మండపాలలో కొలువుదీరిన గణనాథుడు

- అంగరంగ వైభవంగా నవరాత్రులకు సన్నద్ధం
- వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గణనాథులకు మొక్కులు
- వివిధ రూపాలలో దర్శనమిస్తున్న మహాగణపతి



**పెద్దవంగర, ఆగస్టు 28, (సూర్య న్యూస్):** వినాయక చవితి సందర్భంగా మండపాలలో గణనాథుడు వివిధ రూపాలలో కొలువైనాడు. మండలంలోని ఉన్నటువంటి గ్రామాలన్ని ంటిలోనూ వాడవాడలా, వీధి వీధిలో ఎక్కడ చూసినా గణనాథుల మండపాలే దర్శన మిస్తు న్నాయి. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా ఆ విఘ్నేశుడి పూజలో ప్రతి ఒక్కరు నిమగ్నమై ఉన్నారంటే అతిశయోక్తి కాదు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గణపతి యొక్క భక్తులు గ్రామాలలో అంగరంగ వైభవంగా గణపతులను మండపాలలో కొలువుంచారు. భక్తిశ్రద్ధలతో వాడవాడలా గణపతి ధ్యానంతో అన్ని గ్రామాల యువతీ యువకులు వర్షాలు సమృద్ధిగా కురిసి,పాడి పంటలు బాగా పండి ఆర్థికాభివృద్ధి కలగాలని, ఆయురారోగ్యాలతో ప్రతి ఒక్కరు ఉండాలని కోరుకుంటూ, లోక నాయకుడు గణపతిని వేడుకోవడం జరిగింది. వడ్డకొత్తపల్లి గ్రామంలో శ్రీ విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో మూడు తలలతో కూడిన మహాగణపతిని నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అంగరంగ వైభవంగా ప్రారంభించారు. కార్యక్రమంలో రామ్మూర్తి, ఉపేందర్, రమేష్, లక్ష్మణ్, సోమయ్య రమేష్, యూత్ అధ్యక్షుడు తుప్పతూరి పరమేష్, వెల్మ ప్రశాంత్, బొల్లు రాము, కుమ్మరి రిషికేష్ వశీకర్, ఉమ్మనబోయిన రతన్,, దాసరి బన్నీ, పాల్గొన్నారు.



# ఘనంగా పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినాయక చవితి వేడుకలు



## - మట్టి వినాయకుడి ప్రతిష్టాపన..

**పాలకుర్తి ఆగస్టు 28 మేజర్ న్యూస్ (సూర్య)** పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణకు స్ఫూర్తిగా మట్టి వినాయకుడిని ప్రతిష్టించారు. గణేశ్ నవరాత్రుల ప్రారంభ సందర్భంగా నిర్వహించిన ఈ పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్విని దంపతులు, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి ప్రత్యేకంగా పాల్గొన్నారు. పూజా కార్యక్రమం ఘనంగా, భక్తిశ్రద్ధలతో సాగింది. స్థానిక పండితులు మంత్రోచ్ఛారణల మధ్య వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ హితంగా పండుగలు జరుపుకోవడం మనందరి బాధ్యత అని, మట్టి వినాయక విగ్రహాల వలన ప్రకృతి సమతౌల్యం కాపాడబడుతుందని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయకుల వలన నీటి వనరులు, పర్యావరణం తీవ్రంగా నష్టపోతాయని, అందుకే ప్రజలందరూ మట్టి వినాయకులను ప్రతిష్టించాలని పిలుపునిచ్చారు. అనంతరం టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గణేశ్ నవరాత్రులు భక్తి, ఆనందాల పండుగ. మన భక్తి, మన ఆనందం పర్యావరణానికి హాని చేయకుండా ఉండాలి. మట్టి వినాయకులను వినియోగించడం ద్వారా మనం భవిష్యత్ తరాల కోసం ప్రకృతిని కాపాడుతున్నాం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, యువజన సంఘాలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ఓటరు ముసాయిదా జాబితా విడుదల



**భీమదేవరపల్లి, ఆగస్టు 28(మేజర్ న్యూస్ సూర్య):** సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణలో భాగంగా భీమదేవరపల్లి మండలంలోని అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో గురువారం పోలింగ్ కేంద్రాల ఓటర్ల ముసాయిదా జాబితాను ప్రదర్శించినట్లు ఎంపీడీవో వీరేశం తెలిపారు. మండలంలోని 25 గ్రామ పంచాయతీల్లో మొత్తం 41898 ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఓటర్ జాబితా పై అభ్యంతరాలను స్వీకరించి తుది జాబితాను వెలువరిస్తామని ఎంపీడీవో పేర్కొన్నారు. నేటి నుంచి ఈ నెల 30 వరకు అభ్యంతరాలను స్వీకరించి, సెప్టెంబర్ 2వ తేదీన తుది ఎంపిక జాబితాను విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. మండలంలోని 25 గ్రామాల్లో 20444 పురుషులు, 21454 మహిళలు ఉన్నట్లు వివరించారు. ఆగస్టు 30వ తేదీన వివిధ రాజకీయ పార్టీల మండల స్థాయి అధ్యక్షులతో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

# మత సామరస్యాన్ని చాటిన జవాన్ ఎండి ఇర్ఫాన్



**కొడకండ్ల, సూర్య ఆగస్టు 28:** బుదవారం రోజున కొడకండ్ల మండల కేంద్రంలో ఉన్నటువంటి గురుకులం లో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయకుడిని ఒక ముస్లిం జవాన్ కానుక గా ఇచ్చి మతసామరస్యాన్ని చాటాడు. వివరాల్లోకి వెళితే ఎండిఇర్ఫాన్ ప్రస్తుతం రాజస్థాన్ లోని బికనీర్ లో బిఎస్ఎఫ్ సోల్జర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ఇతను టి జి ఆర్ ఎస్ బండారుపల్లి గురుకుల పూర్వ విద్యార్థి వినాయక చవితి వేడుకలకు గణపయ్య విగ్రహం ఇర్ఫాన్ ఇవ్వడం గొప్ప విషయం అని అందరూ కొనియడారు.

# అనాధ వృద్ధ శరణాలయంలో నీలారపు శ్రీపాల్ యాదవ్ జన్మదిన వేడుకలు





**దేవరుప్పుల ఆగస్టు 28 మేజర్ న్యూస్ (సూర్య):** దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన తెలంగాణ రాష్ట్ర యువజన నాయకులు, భార్గవి గార్డెన్స్ అధినేత నీలారపు శ్రీపాల్ యాదవ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని గురువారం దేవరుప్పుల మండలంలోని సీతారాంపురం ప్రేమ సదన్ అనాధ వృద్ధాశ్రమాలయంలో అనాధ వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించి అనంతరం వృద్ధులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీపాల్ యాదవ్ మిత్రులు భాషిపాక ఎల్లేష్, దీకొండ విష్ణు, పేరపు నరేష్, జోగు సుదర్శన్, జోగు మధు ఉన్నారు.

# ఎమ్మెల్యే మురళీనాయక్‌ను కలిసిన బ్రాహ్మణపల్లి కాంగ్రెస్ నాయకులు

**గూడూరు ఆగస్టు 28 మేజర్ న్యూస్ (సూర్య ):** మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్‌ను క్యాంప్ కార్యాలయంలో గూడూరు మండలం బ్రాహ్మణపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి, పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుడిగె సతీష్‌గౌడ్ మాట్లాడుతూ పేదలు, గిరిజనులు అధికంగా ఉన్న బ్రాహ్మణపల్లి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని, అర్హులు అధికంగా ఉన్న నేపథ్యంలో మరికొన్ని ఇండ్లు కూడా మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని అనేక అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బ్రాహ్మణపల్లి గ్రామంలో చేపడుతోందని, ఈ సందర్భంగా గ్రామ ప్రజల తరుపున ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. తమ గ్రామాన్ని ఎమ్మెల్యే సందర్శించాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూపతి శ్రీనివాస్, పూణెం యాకయ్య, బత్తుల రామన్న, జున్నూరి వెంకన్న, పబ్బోజు యాకాచారి తదితరులు పాల్గొన్నారు.



# కష్టాల్లో ఉన్న బాల్య మిత్రుడికి స్నేహితుల ఆర్థిక చేయూత



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య ఆగస్టు 28:** మండల కేంద్రంలో కోడి వెంకన్న తల్లి కోడి వీరమ్మ ఇటీవల అనారోగ్య కారణాల రీత్యా మరణించారు. చిన్న నాటి స్నేహితుడి తల్లి అనారోగ్య పరిస్థితుల వల్ల మరణించడంతో బాల్య స్నేహితుడి ఆర్థిక ఇబ్బందుల ఫలితంగా కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్న కష్టాలు గమనించిన కోడి వెంకన్న బాల్య మిత్రులు (1998-99) పదవ తరగతి కలిసి చదువుకున్న స్నేహితులు అందరూ కలిసి తమ స్నేహితుడికీ ఖర్చుల నిమిత్తం బుధవారం ఆర్థిక చేయూత అందించారు. ఈ కార్యక్రమంలో బయ్యారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు,సంకపల్లి సుమన్ రెడ్డి, షేక్. ఖాసీం. మొగిలిచర్ల సురేష్,ఎండి. ఫరూక్,రావుల రాకేష్,తిలక్,కంబాల కోటేశ్వరరావు, హేమంత్ కుమార్,పోతుగంటి శ్రీనివాస్,బిక్కి శ్రీనివాస్, అంగోత్ రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి తండ్రి దశదినకర్మలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు



**దేవరుప్పుల ఆగస్టు 28 మేజర్ న్యూస్ (సూర్య):** పాలకుర్తి మండలంలోని రాఘవపురం గ్రామానికి చెందిన పాలకుర్తి మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి తండ్రి రామ్ రెడ్డి దశదినకర్మ లో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి నాగిరెడ్డిని పరామర్శించిన దేవరుప్పుల మండల బీఆర్ఎస్ నాయకులు మాజీ మండల పార్టీ అధ్యక్షులు బస్వ మల్లేశం కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కూతాటి నరసింహులు మండల అధికార ప్రతినిధి సుడిగేల హనుమంతు సీతారాంపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు బస్వ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే తండాల అభివృద్ధి

### - గ్రామపార్టీఅధ్యక్షులు జాటోత్ వీరన్ననాయక్



**నెల్లికుదురు ఆగస్టు28 మేజర్ న్యూస్(సూర్య) :** కాంగ్రెస్ ప్రభుత్వంలోనే తండాల అభివృద్ధి జరుగుతుందని గామపార్టీ అధ్యక్షులు జాటోత్ వీరన్న నాయక్ అన్నారు. గురువారం మండలంలోని బోటిమీదితండాలో గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో పంచాయతీ కార్యదర్శి చుక్కప్రవీణ్, గ్రామపార్టీ అధ్యక్షులు వీరన్ననాయక్‌ల ఆధ్వర్యంలో రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తండాలో 55నూతన రేషన్ కార్డులు పంపిణీచేశామని రేషన్‌కార్డు లేకపోవడంతో తండాలు వెనుకబడిపోయాయని తిరిగి కాంగ్రెస్‌ప్రభుత్వం అధికారంలోకి రాగానే తండాలు అభివృద్ధి బాటపట్టాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామస్తులు తదితరులుపాల్గొన్నారు.

## నేడు అన్ని శాఖలతో ఎమ్మెల్యే రివ్యూ మీటింగ్

**గార్ల అగష్టు 28 మేజర్ న్యూస్ (సూర్య):** మండల కేంద్రం లోని ఎంపీడీఓ కార్యక్రమంలో ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య అద్వారంలో నేడు అన్ని శాఖల అధికారులతో రివ్యూ మీటింగ్ ఉంటుందని లబ్దిదారులకు సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం కలదని కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులు హాజరు కావాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దనియాకుల రామారావు తెలిపారు.

## అంగరంగ వైభవంగా నవరాత్రులకు సన్నద్ధం

### - వివిధ రూపాలలో దర్శనమిస్తున్న మహాగణపతులు



**కొడకండ్ల,ఆగస్టు28, (సూర్య న్యూస్):** కొడకండ్ల మండల కేంద్రంలోని వివిధ వీధులలో వెలసినటువంటి వినాయక చవితి సందర్భంగా మండపాలలో గణనాథుడు వివిధ రూపాలలో కొలువైనాడు. మండలంలోని ఉన్నటువంటి, వీధి వీధిలో ఎక్కడ చూసినా గణనాథుల మండపాలే దర్శనమిస్తున్నాయి. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా ఆ విఘ్నేశుడి పూజలో ప్రతి ఒక్కరు నిమగ్నమై ఉన్నారంటే అతిశయోక్తి కాదు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గణపతి యొక్క భక్తులు గ్రామాలలో అంగరంగ వైభవంగా గణపతులను మండపాలలో కొలువుంచారు. భక్తిశ్రద్ధలతో గణపతి ధ్యానంతో అన్ని మండపాల వద్ద యువతీ యువకులు వర్షాలు సమృద్ధిగా కురిసి,పాడి పంటలు బాగా పండి ఆర్థికాభివృద్ధి కలగాలని, ఆయురారోగ్యాలతో ప్రతి ఒక్కరు ఉండాలని కోరుకుంటూ, లోక నాయకుడు గణపతిని వేడుకోవడం జరిగింది.

# రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఏడ్చిన ఎవుసం బాగుపడదు

### - బస్తా యూరియా కోసం రైతుల పాట్లు



**హసన్పర్తి, ఆగస్టు 28, మేజర్ న్యూస్ (సూర్య):** రైతు ఏడ్చిన రాజ్యము.. ఎద్దు ఏడ్చిన ఏవుసం.. బాగుపడదని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బండి రజనీ కుమార్ అన్నారు. యూరియా కొరతపై గురువారం బిఆర్ఎస్ పార్టీ హసన్ పర్తి మండల అధ్యక్షుడు బండి రజని కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరతతో.. రైతులు ఇబ్బందులు పడుతుంటే కాంగ్రెస్ సర్కార్ చోద్యం చూస్తుందన్నారు. యూరియా కోసం చెప్పులు, పాసుబుక్కులు క్యూలైన్లో పెట్టి మహిళా రైతులు ఎండలో నిలబడి తెలంగాణ రైతులు దుస్థితిని చూపిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా కొరత లేదంటూ ప్రకటనలు ఇస్తూ.. రైతుల ముందు ఇంకా ప్రభుత్వంపై చులకన భావం ఏర్పడే విధంగా చేస్తున్నరన్నారు. ఏ ప్రభుత్వమైనా ఎవరితో పెట్టుకున్న పర్వాలేదు కానీ రైతులతో పెట్టుకున్న.. వారిని ఇబ్బంది పెట్టిన.. నష్టం జరుగుతుందనీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 66వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్,హన్మకొండ జిల్లా రైతుబంధు సమితి మాజీ కన్వీనర్ సంగాల విక్టరీ బాబు,బిఆర్ఎస్ పార్టీ హసనపర్తి మండల యూత్ అధ్యక్షుడు మేక భగవాన్ రెడ్డి,మేకల శ్రావణ్ కుమార్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

## మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంకుల పంపిణీ




**భీమదేవరపల్లి, ఆగస్టు 28(మేజర్ న్యూస్ సూర్య):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని భరతమాత మండల సమాఖ్య కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం 30 గ్రామైక్య మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ కిట్లను మంత్రి సతీమణి పొన్నం మంజుల, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ నియంత్రణ కోసం పొన్నం ప్రభాకర్ చేపట్టిన స్టీల్ బ్యాంకు ఉద్యమం చాలా గొప్పదన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ఆరోగ్య నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి చేస్తున్నారని అన్నారు. పర్యావరణ పరిరక్షణ, ప్రజల ఆరోగ్య సంరక్షణను కాపాడేందుకే స్టీల్ బ్యాంకులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం వేణు, సమాఖ్య అధ్యక్షురాలు షబానా, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు నాగమణి, బాల సుందర్, సదానందం, కరుణాకర్, సతీష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్టెంపెల్లి ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘం సభ్యురాలు పాల్గొన్నారు.

# విద్యార్థుల చదువుకు సరియైన వసతులకు సహాయం

- మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో బురద సమస్య పరిష్కారం
- సొంత డబ్బులతో స్టోన్ డస్ట్ పోయించిన కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బుస్స శివ
- కృతజ్ఞతలు తెలిపిన స్కూల్ ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది





**ఆత్మకూరు, ఆగస్టు 28, మేజర్ న్యూస్ (సూర్య):** గురువారం ఆత్మకూరు మండలంలోని గుడెప్పాడ్ నందుగల మహాత్మ జ్యోతిరావు పూలే( పెద్దాపూర్) గురుకుల పాఠశాల పరిసరాలు వరుస వర్షాలతో బురదమయంగా మారి విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ మలకపేట గ్రామ అధ్యక్షులు బుస్స శివ స్పందించి, విద్యార్థుల కష్టాలు గమనించిన బుస్స శివ స్వయంగా ముందుకొచ్చి తన వంతు సహాయార్థమై ఉచితంగా స్టోన్ డస్ట్ పోయిం చి పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రంగా మార్చే పనిని చేపట్టారు. ఈ సందర్భంగా బుస్స శివ మాట్లాడుతూ, “విద్యార్థులు దేశ భవిష్యత్తు. వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకూడదు. చిన్న సమస్యనైనా పరిష్కరించడమే ప్రజా సేవకుడి కర్తవ్యం” అని పేర్కొన్నారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ దామెర అనిత,అధ్యాపకులు, విద్యార్థులు స్టోన్ డస్ట్ పోయించి చేసిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు.

# పాలకుర్తి మండలంలో యూరియా కొరతతో రైతుల గోస

- వాహనం ఆపి తమ బాధలు మాజీ మంత్రి ఎర్రబెల్లి కి వెళ్ళబుచుకున్న రైతులు
- వెంటనే స్పందించిన ఎర్రబెల్లి దయాకర్ రావు

**పాలకుర్తి ఆగస్టు 29 మేజర్ న్యూస్ (సూర్య):** రైతుల గోస విని వెంటనేమాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు స్పందించారు. పాలకుర్తి మండలం తొర్రురు ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘ కేంద్రంలో కి వెళ్లి రైతుల దీన స్థితి కి చలించి పై అధికారులకు ఫోన్ చేసి రైతుల బాధలు తెలియజేసి తక్షణమే యూరియా ఇవ్వాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు.రైతులు పొద్దున్నుండి తిండి తిప్పలు లేక ఎరువుల కోసం ఎదురు చూస్తున్న వారికి 1 బస్తా ఇచ్చి మాకు మభ్య పెడుతున్నారు అని తెలిపారు.ప్రజాపాలన అని ప్రజలని ఈ ప్రభుత్వం ప్రజలని రాక్షసులు గా వేదిస్తున్నారని ఆయన అన్నారు.కెసిఆర్ హయాంలో రాజులుగా బ్రతికిన రైతులు ఈ దూర్మార్గపాలనలో రైతులు ఎరువులకోసం అధికారుల కాళ్లు పట్టుకుంటే స్థితికి వచ్చారు.ఒకప్పుడు తెలంగాణ లో రైతు రాజ్యంగా ఒక వెలుగు వెలగగా నేడు రాక్షస రాజ్యం నడుస్తుంది.ఎరువుల సరఫరా లో అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం ఫెయిల్ అయింది. నాడు కెసిఆర్ హయాంలో 6 నెలల ముందే ఎరువులు నిలువ చేసి రైతులకు ఎరువుల కొరత లేకుండా చూసే వారు కానీ ఈ ప్రభుత్వానికి ముందు చూపులేక రైతులను ఆగం చేస్తున్నారని ఆయన అన్నారు.ఈ కార్యకమంలో మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్ రావు, పాలకుర్తి మాజీ మార్కెట్ చైర్మన్ ముస్కు రాంబాబు, మహేందర్ రైతులు పాల్గొన్నారు.





# డీజే నిర్వాహకుల బైండోవర్


- దామెర ఎస్ ఐ కొంక అశోక్



**దామెర సూర్య (మేజర్ న్యూస్):** మండలంలోని వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా దామెర ఎస్ ఐ కొంక అశోక్ వివిధ గ్రామాలలోని డీజే నిర్వాహకులను పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వడం తో పాటు మండపాల వద్ద గాని ఊరేగింపు సమయం లోగాని డీజేలు పెట్టారాదని,భక్తులకి గాని,ప్రజలకిగాని, ఇబ్బందులు కలిగించకూడదని వారికి పలు సూచనలతో వివిధ గ్రామాలలోని పద్నాలుగు మంది డీజే నిర్వాహకులను బైండోవర్ చేయడం జరిగిందని ఎస్ ఐ కొంక అశోక్ తెలిపారు.

# కటాక్షాపూర్ చెరువులో గణేశ్ విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లపై అధికారుల సమీక్ష





**ఆత్మకూరు ఆగస్టు 28 మేజర్ న్యూస్ (సూర్య):** బుధవారం ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ , పర్కాల్ ఏసీపీ సతీష్ బాబు ఆత్మకూరు మండలంలోని కటాక్షాపూర్ చెరువు లో గణేష్ నిమజ్జన స్థలాన్ని సందర్శించారు. కటాక్ష పూర్ లో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని సూచనలు ఇచ్చారు. అలాగే గణేశ్ విగ్రహాల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, జియో–ట్యాగింగ్ ప్రక్రియను పూర్తిచేయాలని ఆదేశించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సిఐ ఆర్ రంజిత్ ఎస్సై మరియు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు

# మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి తండ్రి దశదినకర్మలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి



**పాలకుర్తి ఆగస్టు 28 మేజర్ న్యూస్ (సూర్య):** పాలకుర్తి మండలంలోని రాఘవపురం గ్రామానికి చెందిన పాలకుర్తి మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి తండ్రి రామ్ రెడ్డి దశదినకర్మ లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి నాగిరెడ్డిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్ రావు, మాజీ మార్కెట్ చైర్మన్ ముస్కు రాంబాబు, బాలు నాయక్, కడుదుల కర్ణాకర్ రెడ్డి, కమ్మగాని వెంకటేశ్వర్లు, నాయకులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా

- డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రునాయక్
- డోర్నకల్ మండల కేంద్రంలో సిఎంఆర్ఎఫ్, కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ






**డోర్నకల్ ఆగష్టు28: మేజర్ న్యూస్)సూర్య)** డోర్నకల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ గారు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక వినూత్న పథకాలను అమలు చేస్తోందని ముఖ్యంగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేద కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అవసరమైన ప్రతి అర్హత కుటుంబానికి అండగా నిలవడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు.

**ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆకస్మిక తనిఖీ**

డోర్నకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అకస్మాత్తుగా తనిఖీ చేసిన తెలంగాణ రాష్ట్ర శాసన ఉపసభాపతి, ప్రభుత్వం విప్ మరియు డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ అక్కడి వైద్యసిబ్బంది హాజరు, ప్రజలకు అందిస్తున్న ఆరోగ్య సేవలు, శుభ్రత పరిస్థితులు,మందుల లభ్యత వంటి అంశాలను పరిశీలించారు. ఆయన ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించి, ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యమిస్తూ నిరంతరం పర్యవేక్షణ జరపనున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వినియోగదారులకు రుచికరమైన భోజనం అందించాలి

- శ్రీఅన్నపూర్ణాదేవి నూతన భోజన హొటలను ప్రారంభించిన ఎస్సై సృజన్ కుమార్



**దేవరుప్పుల ఆగస్టు 28 మేజర్ న్యూస్ (సూర్య):** నాణ్యతలో రాజీ పడకుండా మంచి రుచికరమైన ఆహారాన్ని అందించి వినియోగదారుల మన్ననలు పొందాలని దేవరుప్పుల ఎస్సై సృజన్ కుమార్ సూచించారు. గురువారం దేవరుప్పుల మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన వన్నెకాల కుమార్ దేవరుప్పుల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీఅన్నపూర్ణాదేవి భోజన హొటలను స్థానిక ఎస్సై సృజన కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు మాట్లాడుతూ కస్టమర్లకు నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకుడు వన్నెకాల కుమార్ తెలిపారు. రానున్న రోజుల్లో వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని, నాణ్యతలో రాజీ పడకుండా మంచి రుచికరమైన ఆహారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు సోషల్ మీడియా కార్యకర్తలు నిర్వాహకుడి కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా ప్రారంభమైన గణపతి నవరాత్రులు

- పాలకుర్తిలో వివిధ రూపాలలో దర్శనమిస్తున్న మహాగణపతులు



**పాలకుర్తి ఆగస్టు28, (సూర్య న్యూస్):** పాలకుర్తి మండల కేంద్రంలోని వివిధ వీధులలో వెలసినటువంటి వినాయక చవితి సందర్భంగా మండపాలలో గణనాథుడు వివిధ రూపాలలో కొలువైనాడు. మండలంలోని ఉన్నటువంటి, వీధి వీధిలో ఎక్కడ చూసినా గణనాథుల మండపాలే దర్శనమిస్తున్నాయి. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా ఆ విఘ్నేశుడి పూజలో ప్రతి ఒక్కరు నిమగ్నమై ఉన్నారంటే అతిశయోక్తి కాదు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గణపతి యొక్క భక్తులు గ్రామాలలో అంగరంగ వైభవంగా గణపతులను మండపాలలో కొలువుంచారు. భక్తిశ్రద్ధలతో గణపతి ధ్యానంతో అన్ని మండపాల వద్ద యువతీ యువకులు వర్షాలు సమృద్ధిగా కురిసి,పాడి పంటలు బాగా పండి ఆర్థికాభివృద్ధి కలగాలని, ఆయురారోగ్యాలతో ప్రతి ఒక్కరు ఉండాలని కోరుకుంటూ, లోక నాయకుడు గణపతిని వేడుకోవడం జరిగింది.

## ఊరూరా వాడవాడల సింహాసనాలు అధిష్టించిన గణనాథులు



**ఆత్మకూరు ఆగస్టు 28, మేజర్ న్యూస్ (సూర్య):** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆత్మకూరు మండలంలోని అన్ని గ్రామాలలో వాడవాడలలో గణనాథులు కొలువుదీరారు. భాద్రపద శుద్ధ చవితి దినం తో మొదలైన గణపతినవరాత్రి ఉత్సవాలు తొమ్మిది రోజులపాటు ఘనంగా పూజలు అందుకొంటూ వున్న గణపతులను పదవరోజు నిమజ్జనం చేయడం విశేషం భక్తులు గణనాథులను బ్యాండ్ మేళాలు బాజా భజంత్రీలతో భక్తజన సందోహం మధ్యన భారీ ఊరేగింపులు నిర్వహించి మండపాల్లో గణనాథులను ప్రతిష్టించి భక్తిశ్రద్ధలతో దినం ఒక తీరైన నైవేద్యాలతో పూజలు నిర్వహిస్తారు. దీంతో ఊరువాడ గణపయ్య నామస్మరణ మారుమ్రోగుతూ ఉంటుంది భక్తుల భాగస్వామ్యంతో అధికసంఖ్యలో దర్శనం చేసుకుంటున్నారు.

## టి.జి.ఎఫ్.డి ఫైర్ సెక్యూర్ వాహనాన్ని ప్రారంభించిన పద్మశ్రీ గడ్డం సమ్మయ్య




**దేవరుప్పుల ఆగస్టు 28 మేజర్ న్యూస్ (సూర్య):** ఆధునిక కాలంలో ఎదురవుతున్న విపత్తులకు, సవాళ్లకు అనుగుణంగా అగ్నిమాపక శాఖను బలోపేతం చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని దేవరుప్పుల మండలంలోని అప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పద్మశ్రీ అవార్డు గ్రహీత ప్రముఖ చిందు యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్య పేర్కొన్నారు. గురువారం జనగామ జిల్లా కేంద్రంలో జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం అగ్నిమాపక దళం ఫైర్ టిజిఎఫ్టి సెక్యూర్ నూతన వాహనాన్ని పద్మశ్రీ సమ్మయ్య జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఐఏఎస్ స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఫైర్ సంయుక్తంగా ప్రారంభించారు. నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ భూకంపాలు వరదలు కుండ చర్యలు విరిగిపడడం సహజ మానవ నిర్మిత విపత్తులకు తక్షణ ప్రత్యేక ప్రతిస్పందనను అందించడానికి ఏర్పాటు చేయబడిన ఒక ప్రత్యేక వాహనమని వారు తెలిపారు. తక్షణం స్పందించడంతో పాటు నూతన సాంకేతిక పరిజ్ఞానంతో సహాయక చర్యలు చేపట్టేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు ఉన్నతాధికారులు జిల్లా అగ్నిమాపక అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల కోసం ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు

**- మండల విద్యాశాఖ అధికారి జి.కొమురయ్య**

**స్టేషన్ ఘనపూర్, ఆగస్టు 28,మేజర్ న్యూస్(సూర్య):** జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కొరకు ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాన్ని మండల విద్యాశాఖ అధికారి కొమురయ్య గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు ఆధార్ నమోదు చేసుకోవడానికి అవకాశం కలదని తెలిపారు. రాష్ట్ర అలాగే జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశానుసారం పాఠశాలలో నమోదైన ప్రతి విద్యార్థిని, విద్యార్థికి ఆధార్ కార్డు తప్పకుండా ఉండాలనన్నారు. కావున ఆధార్ కార్డు నమోదు చేసుకోకుండా ఉన్న విద్యార్థిని విద్యార్థులు అలాగే ఆధార్ కార్డులో మార్పులు చేర్పులు ఏవైనా సరిచేసుకోవాలంటే విద్యార్థిని విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాన్ని వినియోగించుకోవాలన్నారు. ప్రతి పాఠశాల విద్యా ర్థిని విద్యార్థికి ఆధార్ కార్డు ఉండేలా చూసు కోవలసిన పూర్తి బాధ్యత ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులదేనని పేర్కొన్నారు. మండల పరిధిలో విరంచి ఏజెన్సీ వారి ఆధ్వర్యంలో రెండు సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒకటి స్థానిక జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మరొకటి ఇప్పగూడెం ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని రకాల యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వారి వారి విద్యార్థిని విద్యార్థులకు ఆదార్ నమోదుకు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు మిసరగండ్ల సంపత్, ఎమ్మార్సీ సిబ్బంది గిరి, లవన్,రమేష్,ఆధార్ సెంటర్ ఇంచార్జ్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గంలో ముమ్మరంగా రోడ్డు నిర్మాణ పనులు

**- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**



**నర్సంపేట ఆగస్టు 28 మేజర్ (న్యూస్ )సూర్య** నియోజకవర్గంలోని నర్సంపేట పట్టణంతో పాటు పలు మండలాలలో రోడ్ల నిర్మాణం పనులు ముమ్మరంగా సాగుతున్నాయని,నూతన పనుల కోసం నేడు ఎమ్మెల్యే జిల్లా పరిషత్ సీఈఓ రాంరెడ్డి,పంచాయతీ రాజ్ ఈఈ తో కలిసి నెక్కొండ మండలం పత్తిపాక, నెక్కొండ తండా, చెన్నారావుపేట మండలం లింగగిరి, పాపయ్యపేట, నల్లబెల్లి మండలం మేడపల్లి గ్రామాల్లో నూతన అంతర్గత రోడ్లు, ప్రధాన రహదారులను పరిశీలించారు. ఈ రోడ్లకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, ఈజీఎస్ మరియు ఇతర నిధులతో నిధులను మంజూరు చేయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# వెంకటాపురంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు ప్రారంభం

**వెంకటాపురం నూగూరు ఆగస్టు 28 సూర్యమేజర్ న్యూస్:** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని గణపతి చతుర్థి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం అంగరంగ వైభవంగా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. గ్రామంలోని రజక బజారులో పలు వీధులలో ఏర్పాటుచేసిన గణపతి మండపాల్లో గణపతి విగ్రహాలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు భక్తుల స్వీకరించడం జరిగింది పూజా కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## ఓటర్ జాబితాలపై అభ్యంతరాలు ఉంటే తెలపాలి

**- ఎంపీడీవో సింగరపు కుమార్**



**నెల్లికుదురు ఆగస్టు 28 మేజర్ న్యూస్( సూర్య)** ఓటరు జాబితా పత్రులు ప్రకటించిన వాటిపై అభ్యంతరాలు ఉంటే తెలపాలని ఎంపీడీవో సింగరపు కుమార్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 2025 గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు మండలంలోని అన్ని గ్రామపంచాయతీ కార్యాలయలకు ఓటర్ జాబితా ప్రకటించామని ఎటువంటి అభ్యంతరాలు ఉన్న శుక్రవారం సాయంత్రం ఐదుగంటల లోగా తెలపాలని అన్నారు. జాబితా పట్ల గుర్తింపు పొందిన పార్టీలతో శనివారం సమావేశం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నలుగురు బైక్ దొంగల అరెస్ట్

**- ఆత్మకూరు సీఐ ఆర్. సంతోష్**



**ఆత్మకూరు ఆగస్టు 28, మేజర్ న్యూస్ (సూర్య)** మద్యానికి బానిసలై బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు మైనర్ బాలురను అరెస్ట్ చేసిన సంఘటన ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. సిఐ ఆర్ .సంతోష్ కథనం ప్రకారం జల్సాలకు అలవాటు పడి బైక్ దొంగతనాన్ని కి పాల్పడిన నలుగురు మైనర్ బాలురు మండలంలోని సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద అనుమానస్పదంగా గణిపాక వరుణ్, ఎండి ఖలీద్, ఆలకుంట ప్రశాంత్, కుమ్మరి అభిరాం లు పెట్రోలింగ్ లో ఉన్న పోలీస్ సిబ్బందికి కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకొని విచారించగా కంది బండ వద్ద పార్కింగ్ చేసిన స్పెండర్ ప్లస్ ద్విచక్ర వాహనం పెద్దాపూర్ లో మరో వాహనాన్ని అలాగే కామారం కటాక్షపూర్ గ్రామాల్లో రైతుల మోటార్లను దొంగిలించినట్లు విచారణలో ఒప్పుకున్నారని ఆయన తెలిపారు. నిందితుల వద్ద నుండి మూడు మోటార్ బైక్ లను స్వాధీనం చేసుకున్నామని సిఐ తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో ఎస్ఐలు తిరుపతి సతీష్ సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షానికి కూలిన ఇండ్లను పరిశీలించిన తహశీల్దార్



**చిట్యాల, ఆగస్టు 28 మేజర్ న్యూస్:** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కూలిన ఇండ్లను గురువారం స్థానిక తహశీల్దార్ ఇమాం బాబా షేక్ పరిశీలించారు. మండలం లోని చల్లగరిగ గ్రామానికి చెందిన ఎండి ఖాజా ఇల్లు వర్షాలకు ఇంటి గోడలు కూలిపోయినాయి. విషయం తెలయగానే స్థానిక తహశీల్దార్ ఇమామ్ బాబా షేక్ ఖాజా ఇంటికి వెళ్లి పరిశీలించారు. బాధిత కుటుంబ సభ్యులను సురక్షిత ప్రాంతానికి తరలించారు.